పాలకులు అవినీతి పరుడైతే..

నీతిమంతులు జైలు పాలవుతారు

- ఫిడెల్ కాస్ట్రో

REGD NO : APTEL 16144

జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం ✍

www.janaswaram.com

పాఠకులకు విజ్ఞప్తి

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రిక నందు తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి. మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 7013030690

సంపుటి : 2 సంచిక : 76 ఎడిటర్ : నరేష్ సాకే తేది : 21-11-2023 పేజీలు : 5

అవినీతికి పాల్పడిన వారిపై విచారణ జరిపి

జైలుకు పంపిస్తాం

- బీసీని ముఖ్యమంత్రిగా చేస్తాం... ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నాం
- సర్దార్ వల్లభాయ్ పటేల్ వల్లే తెలంగాణ విముక్తమైంది
- జనగామకు ఇచ్చిన హామీలను అధికార పార్టీ నెరవేర్చలేదు
- కేసీఆర్ ప్రభుత్వం అత్యంత అవినీతమయమైంది
- బీజేపీ అగ్రనేత, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా

జనగామ, నవంబర్ 20 : తాము అధికారంలోకి రాగానే బీసీని ముఖ్యమంత్రిగా చేస్తామని, ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని బీజేపీ అగ్రనేత, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. జనగామలో ఏర్పాటు చేసిన సకల జనుల విజయ సంకల్ప సభలో ఆయన పాల్గొన్నారు. జనగామకు నమస్కరించి.. కొమురవెల్లి మల్లన్నను.. సిద్దులగుట్ట సిద్దేశ్వరుడిని తలుచుకొని అమిత్ షా ప్రసంగం ప్రారంభించారు. తెలంగాణ ఉద్యమకారులను కూడా ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాడు సర్దార్ వల్లభాయ్ పటేల్ కారణంగా నిజాం నుంచి తెలంగాణ విముక్తమైందన్నారు. సీఎం కేసీఆర్, నిన్నటి వరకు ఉన్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి జనగామకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలు

కుటుంబ పార్టీలు అని విమర్శించారు. సామాజిక న్యాయం కోసం.. తెలంగాణలో అధికారంలోకి వచ్చాక బీసీని సీఎం చేస్తామని ప్రకటించింది తామే అన్నారు. ఇప్పటి వరకు బీసీని ఎవరూ సీఎం చేసే ధైర్యం చేయలేదన్నారు. అలాగే ఎస్సీ వర్గీకరణకు బీజేపీ కట్టుబడి ఉందన్నారు. ఇప్పటి వరకు వారి గురించి ఏ పార్టీ ఆలోచించలేదన్నారు. దేశంలోనే అత్యంత అవినీతి ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమని ఆరోపించారు. వీరి అవినీతి, అక్రమాలపై విచారణ జరిపి జైలుకు పంపించే బాధ్యత బీజేపీదే అన్నారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, కాళేశ్వరం ప్రాజెక్టు, మియాపూర్ భూములు, ఓఆర్ఆర్... ఇలా అన్నింటా కేసీఆర్ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందన్నారు. కేసీఆర్ రాజ్యాంగ విరుద్ధంగా ముస్లింలకు రిజర్వేషన్లు ఇచ్చారని, తాము అధికారంలోకి రాగానే వాటిని తొలగించి ఎస్సీ, ఎస్టీలకు ఇస్తామని హామీ ఇచ్చారు. మోదీ ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కలిపిస్తోందన్నారు. వరికి రూ.3100 మద్దతు ధర ఇస్తామని, ఫసల్ బీమాను ఉచితంగా ఇస్తామన్నారు. ప్రధాని మోదీ కారణంగా ప్రపంచమంతా ఇప్పుడు భారత్ వైపు చూస్తోందన్నారు.

నేను స్థానికుడిని.. గెలిపించండి: ఆరుట్ల దశమంత్ రెడ్డి

బీఆర్ఎస్ తరపున జనగామ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తోన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇప్పటివరకు ఒక్కసారికి ఇక్కడికి వచ్చింది లేదని, కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఒక్కో ఎన్నికల్లో ఒక్కో పార్టీ నుంచి పోటీ చేస్తున్నారని జనగామ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి ఆరుట్ల దశమంతరెడ్డి విమర్శించారు. కానీ జనగామ కోసం కొట్లాడిన మీ బిడ్డను నేను... తనను గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికలు ధర్మానికి, అధర్మానికి, న్యాయానికి, అన్యాయానికి, స్థానికుడికి, స్థానికేతరుడికి జరుగుతున్నవి అని కాబట్టి అందరూ తన వైపు నిలుచోవాలని విజ్ఞప్తి చేశారు. తాను ఛాయ్ అమ్ముకొని పైకి వచ్చానని ప్రధాని మోదీ ధైర్యంగా చెబుతారని, కానీ తమ నాయకుడు పాస్ పోర్ట్ బ్రోకర్ అని బీఆర్ఎస్ నాయకులు చెప్పగలరా? అని ప్రశ్నించారు. స్థానికుడినైన తనను ఆశీర్వదించాలని ఆరుట్ల దశమంతరెడ్డి కోరారు.

స్కిల్ కేసులో చంద్రబాబుకు బెయిల్



అమరావతి, నవంబర్ 20 : స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణం కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు వెలువరించింది. చంద్ర బాబుకు బెయిల్ మంజూరు చేస్తూ సోమవారం మధ్యాహ్నం తీర్పు ఇచ్చింది. ఇప్పటికే చంద్రబాబు మధ్యంతర బెయిల్ మీద ఉన్న సంగతి తెలిసిందే. అయితే ఆయన రెగ్యులర్ బెయిల్ కోసం పిటిషన్ వేయగా.. మంజూరు చేస్తూ జస్టిస్ టి.మల్లికార్జున్‌రావు ఇవాళ తీర్పు వెల్లడించారు. ఈ కేసులో చంద్రబాబు ఈ నెల 28న రాజమండ్రి జైలుకు వెళ్లాల్సిన అవసరం లేదని.. అయితే ఈ నెల 30 ఏసీబీ కోర్టు ముందు చంద్రబాబు హాజరుకావాలని ఆదేశించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో సెప్టెంబర్ 9వ తేదీన నంద్యాలలో చంద్రబాబును ఏపీ సీఐడీ అరెస్ట్ చేసింది. జ్యూడీషియల్ రిమాండ్ మీద 52 రోజుల పాటు చంద్రబాబు రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్నారు. అయితే ఆరోగ్య కారణాలు చూపించడంతో మానవతా కోణంలో ఏపీ హైకోర్టు బాబుకి నాలుగు వారాల మధ్యంతర బెయిల్ ఇచ్చింది.

ఐదు రాష్ట్రాల్లో రూ. 1760 కోట్లు పట్టివేత : ఈసీ

ఢిల్లీ, నవంబర్ 20 : ఐదు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో రూ.1760 కోట్ల విలువైన నగదు, మద్యం, డ్రగ్స్, ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు ఈసీ వెల్లడించింది. 2018లో ఎన్నికల సమయంలో రూ. 239.15 కోట్లు పట్టుబడగా.. ఈసారి అది ఏడు రెట్లు పెరిగిందని పేర్కొంది. ఈ ఏడాది ఇప్పటికే మధ్య ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మిజోరంలో పోలింగ్ పూర్తి కాగా.. రాజస్థాన్లో ఈనెల 25న, తెలంగాణలో ఈనెల 30న ఎన్నికలు జరగనున్నాయి.

निर्वाचन सदन
NIRVACHAN SADAN
भारत निर्वाचन आयोग
ELECTION COMMISSION
OF

రుషికొండలో రాజమహల్ నిర్మించుకొంటూ క్లాస్ వార్ అంటారా?

జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్



మంగళగిరి, నవంబర్ 20 (జనస్వరం) : 'రాష్ట్రంలో పేదలకు పెత్తందారులకు యుద్ధం జరుగుతోందని సభలు, సమావేశాల్లో పదేపదే మాట్లాడుతున్న ముఖ్యమంత్రి... జగనన్న కాలనీల్లో ఇంటి నిర్మాణం కోసం పేదవాడికి సెంటు భూమి ఇచ్చి... తనేమో రుషికొండపై 9 ఎకరాల్లో రూ. 451.67 కోట్లతో రాజమహల్ నిర్మించుకుంటున్నారు' అని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఏడు నక్షత్రాల హొటల్ కంటే ఖరీదైన, విలాసవంతమైన భవంతిని ఏర్పాటు చేసుకున్నారని చెప్పారు. ఒబెరాయ్ గ్రూపు గండికోటలో ఏడు నక్షత్రాల హొటల్ నిర్మించడానికి రూ. 350 కోట్లు ఖర్చు అంటూ డీపీఆర్ ఇస్తే... ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయానికి మాత్రం రూ. 451.67 కోట్ల ఖర్చు చేశారని వెల్లడించారు. ఇంత పెద్ద మొత్తంలో ప్రజాధనంతో భవంతి నిర్మించుకున్న ముఖ్యమంత్రికి పేదలు, పెత్తందార్లు అంటూ మాట్లాడే అర్హతే లేదన్నారు. టూరిజం ప్రాజెక్టు పేరిట కోర్టులు, బ్యాంకులను తప్పుదారి పట్టించిన ఈ ప్రభుత్వంపై సుమోటోగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రుషికొండపై ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం కోసం చేస్తున్న ఖర్చు.. విలాసవంతమైన ఏర్పాట్లపై సోమవారం వీడియో సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ... “విశాఖపట్నంలోని రుషికొండపై రూ. 108.30 కోట్ల అంచనాతో టూరిజం ప్రాజెక్టు నిర్మిస్తున్నామని చెప్పిన పర్యాటక శాఖ... కోర్టులు, బ్యాంకులను తప్పుదోవ పట్టించి గుట్టుచప్పుడు కాకుండా రూ. 451.67 కోట్లు వెచ్చించి ముఖ్యమంత్రి కోసం కార్యాలయం, నివాస భవనాలను నిర్మించింది. ప్రపంచంలో ఏ దేశ అధినేత కూడా నివాస భవనాల కోసం ఇంతలా ప్రజాధనాన్ని వెచ్చించలేదు. ప్రభుత్వ ఖజానాకు ధర్మకర్తలా వ్యవహరించాల్సిన ముఖ్యమంత్రి తన విలాసాల కోసం ప్రజాధనాన్ని ఇలా దుర్వినియోగం చేయడం ఏమిటి? ఓ మంత్రిగారు రెండు రోజులనాడు కూడా అక్కడ కట్టేది టూరిజం రిసార్ట్ అంటున్నారు. ఆయనే చెబుతున్నారు గండికోట దగ్గర ఒబెరాయ్ గ్రూప్ సెవెన్ స్టార్ హొటల్ నిర్మిస్తుందని. ప్రపంచంలో ఉన్నవే మూడో నాలుగో 7స్టార్ హొటల్స్. గండికోటలో వస్తుందని చెప్పారు. ఆ హొటల్ డీపీఆర్ చూస్తే రూ.350 కోట్ల ఖర్చు అని ఉంది. రుషికొండ ప్యాలెస్ కి మాత్రం రూ.451.67 కోట్లు అంటే ఏమిటి?

మిగతా 5లో..

విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో అగ్నిప్రమాదం

- ఆదివారం అర్ధరాత్రి జరిగిన ఘటన..
- తప్పిన ప్రాణనష్టం
- ఓ బోటులో మంటలు చెలరేగడమే కారణం
- 40 బోట్లు కాలిపోయి ఉంటాయంటున్న స్థానికులు

విశాఖపట్నం, నవంబర్ 20 : ఫిషింగ్ హార్బర్‌లో ఆదివారం అర్ధరాత్రి అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఓ బోటు లో మంటలు చెలరేగడం ఈ ప్రమాదానికి కారణమైంది. బోట్లలో నిద్రపోతున్నవారు మంటల్లో చిక్కుకున్నారే మోనని తొలుత అనుమానాలు వ్యక్తమయ్యాయి. అయితే ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని తేలింది. ప్రమాదానికి సంబంధించిన సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకున్నారు. తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. బోట్ల సహాయంతో మంటలను ఆర్పివేశారు. ఈ అగ్నిప్రమాదం పై స్థానికులు విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో 40కి పైగా బోట్లు కాలిపోయి ఉంటాయని పేర్కొన్నారు.

బోటు ప్రమాదానికి కారణాలేంటో తేల్చిన పోలీసులు

విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. జరిగిన ప్రమాద ఘటన కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఒక బోటుపై, పార్టీ చేసుకుంటూ మద్యం

సేవిస్తూ, వారికి కావాల్సిన వంటకాలు చేస్తుండగా ప్రమాదవశాత్తు.. అగ్ని ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక సమాచారం. పార్టీ చేసుకున్న వారు ఎవరు..? అనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. పార్టీలో ఒక యూట్యూబర్ కూడా పాల్గొన్నట్లు సమాచారం. విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో ఆదివారం అర్ధరాత్రి భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో సుమారు 60కి పైగా మరబోట్లు దగ్ధమై నట్టు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. రాత్రి 11.30 గంటలు దాటిన తరువాత జీరో నంబరు జట్టీలో మంటలు రేగాయి. క్షణాల్లోనే ఇతర బోట్లకు మంటలు వ్యాపించాయి. సాధారణంగా మత్స్యకారులు తమ బోట్లన్నింటినీ హార్బర్ లోనే లంగరు వేసి ఉంచుతారు. మూడు రోజుల కిందట సముద్రంపైకి వేటకు వెళ్లిన బోట్లు కూడా ఆదివారం సాయంత్రానికి తీరానికి చేరాయి. వాటిలో రూ.లక్షల విలువ చేసే మత్స్య సంపద బోట్లలోనే ఉంది. ఉదయం వాటిని వేలం వేసి విక్రయించాల్సి ఉంది. ఒక్కో బోటులో సుమారు రూ.5 నుంచి రూ.6 లక్షల విలువైన చేపలున్నాయని మత్స్యకారులు చెబుతున్నారు.

ఘటనపై సీఎం జగన్ దిగ్భ్రాంతి

విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్‌లో ఘోర అగ్నిప్రమాదం జరిగి 40కి పైగా మత్స్యకారుల బోట్లు దగ్ధమయ్యాయి. దాదాపు రూ.50 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగి ఉంటుందని అంచనా. ఈ ఈ ఘటనపై సీఎం జగన్ స్పందించారు. విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో మత్స్యకారుల బోట్లు దగ్ధం కావడం పట్ల ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై లోతైన దర్యాప్తు జరిపి కారణాలు వెలికి తీయాలని అధికారులను ఆదేశించారు. మంత్రి సీదిరి అప్పల రాజు ను ఘటనస్థలానికి వెళ్లి పరిస్థితిని సమీక్షించాలని నిర్దేశించారు. బోట్లు కోల్పోయిన మత్స్యకారులకు అండ గా ఉండాలని, తగిన విధంగా వారికి సాయం అందించాలని సీఎం జగన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఫిషింగ్ హార్బర్ ఘటనపై సీఎంఓ అధికారులతో చర్చించిన సీఎం.. మత్స్యకారుల జీవనాధారం దెబ్బతిందని ఆవేదన వ్యక్తం చేశారు. వారి జీవితాలను నిలబెట్టేలా తగిన చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో రాజీ వద్దని స్పష్టం చేశారు. కాగా, గుర్తుతెలియని వ్యక్తులు కావాలనే తమ బోట్లను తగల బెట్టారని బాధిత మత్స్యకారులు ఆరోపిస్తున్నారు.

బాధిత మత్స్యకారులకు కొత్త బోట్లు, నష్ట పరిహారం అందించి ఆదుకోవాలి

అగ్నిప్రమాదంలో మత్స్యకారులకు చెందిన 40బోట్లు, కోట్లాది రూపాయల మత్స్యసంపద అగ్నికి ఆహుతి కి కావడం బాధ కలిగించిందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలిపారు. అత్యంత సున్నితమైన షిప్ యార్డు ప్రాంతంలో భద్రతాచర్యల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం దారుణమని పేర్కొన్నారు. నష్టపోయిన వారంతా రెక్కాడితే గానీ డొక్కాడని పేద మత్స్యకారులైనందున ప్రభుత్వం పెద్ద మనసుతో స్పందించి వారికి కొత్త బోట్లు, మెరుగైన నష్టపరిహారం అందించి ఆదుకోవాలన్నారు. ప్రమాదంపై పూర్తిస్థాయి విచారణ నిర్వహించి, మరోసారి పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన భద్రతాచర్యలు చేపట్టా ప్రభుత్వాన్ని నారా లోకేష్ కోరారు.

అగ్ని ప్రమాదం దురదృష్టకరం

అర్ధరాత్రి చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంలో 40 బోట్లు దగ్ధం కావడం దురదృష్టకరమని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదం వల్ల నష్టపోయిన బోట్ల యజమానులను అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మత్స్యకారుల కు జీవనభృతి అందించాల్సిన అవసరం ఉందన్నారు. అగ్ని ప్రమాదం పై విచారణ చేపట్టాలి. భద్రతపరమైన అంశాలపై సమీక్షించి, పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరారు.

జీవితం - వి"చిత్రం"



ఈ రోజు పంచాంగం వేళలు

తేదీ : 21 నవంబర్ 2023,

తిథి : శుద్ధ అష్టమి (తె.03:19 వరకు), శుద్ధ నవమి (22తా తె.01:13 వరకు), నక్షత్రం : శతభిషం (రా.08:04వ.కు),

బ్రహ్మముహూర్తం : తె 4:52 నుండి తె. 5:40 వరకు,

రాహుకాలం : మ.02:49 నుండి సా.04:13 వరకు,

యమగండం : ఉ.09:15 నుండి ఉ.10:38

వర్జ్యకాలం : తె.04:13ల తె.05:55, 22తా తె.02:04, తె.03:46

ఈ రోజు నమాజ్ వేళలు

తేదీ : 21 నవంబర్ 2023

ఫజర్ : తెల్లవారుజామున గం. 5:09

సూర్యోదయం : ఉదయం గం. 6:23

జొహర్ : మధ్యాహ్నం గం. 12:02

అసర్ : సాయంత్రం గం. 3:16

మఘ్రిబ్ : సాయంత్రం గం. 5:40

ఇష : రాత్రి గం. 6:56

జనస్వరం

విలేకరులు కావలెను

“జనస్వరం” ఈ-దినపత్రిక (వెబ్ పత్రిక) నందు పని చేయుటకు

రెండు తెలుగు రాష్ట్రాల్లో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి విలేకరులు కావలెను..

అసక్తి ఉన్న వారు సంప్రదించండి..

సాయి కల్యాణ్
ఫోన్ నెం : 7013030690
మేనేజింగ్ డైరెక్టర్
జనస్వరం మీడియా

ఎడిటోరియల్

అంకెల గారడీ! మాటల బురిడీ!!

- **ఇళ్ల స్థలాలపై మాయ లెక్కలు**
- **అసెంబ్లీ సాక్షిగా అబద్ధాలు**
- **మృతుల పేర్లు కూడా జాబితాల్లోకి**
- **పట్టాలు తీసుకోకున్నా లెక్కలోకి**
- **మభ్యపెట్టడంపైనే దృష్టి**
- **వాస్తవం కన్నా ప్రచారం అధికం**

బాధ్యతాయుతమైన ముఖ్యమంత్రి శాసనసభలో ఒక ప్రకటన చేశారంటే....
అదెంత కచ్చితంగా ఉండాలి!
ఎంత నిజాయితీగా ఉండాలి!
ఎంత వాస్తవికంగా ఉండాలి!
కానీ... ఓ ముఖ్యమంత్రి చేసిన ప్రకటనలో...
అంకెల గారడీ తప్ప నిజం లేకపోతే?
మాటల బురిడీ తప్ప కచ్చితత్వం లేకపోతే?
అబద్దాలు చోటు చేసుకుంటే?
అది బాధ్యతా రాహిత్యానికి నిదర్శనం!
మభ్య పెట్టే ప్రయత్నానికి దర్పణం!
నయవంచనకు నయా తార్కాణం!!

నిరుపేదలకు పంపిణీ చేసిన స్థలాలకు సంబంధించి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీలో చేసిన ప్రకటన అలాంటిదే. ఆ ప్రకటనలో వాస్తవాలను నిగ్గుదీసి పరిశీలిస్తే ఎంత నిస్సిగ్గుగా, నిర్లజ్జగా అబద్ధపు ప్రచారం చేసుకుంటున్నారో అర్థమవుతుందని పరిశీలకులు విస్తుపోతున్నారు. పైగా ముఖ్యమంత్రి ప్రకటన చేసినప్పుడు అధికార వైకాపా పార్టీ ఎమ్మెల్యేలు బల్లలు చరుస్తూ అభినందనలు కురిపించారు. ప్రశంసలతో ముంచెత్తారు.

ఇంతకీ ముఖ్యమంత్రి చేసిన ప్రకటన ఏంటంటే... రాష్ట్రంలో తమ ప్రభుత్వం హయాంలో ఇంతవరకు 30, 29, 171 మందికి ఇళ్ల స్థలాలు పంపిణీ చేశారనేదే.

కానీ అసలు లెక్కల్లోకి వెళితే ఆ సంఖ్య ఎంతో తెలుసా?

కేవలం 14,52,160 మాత్రమే.

అంటే సగానికి సగం ఎక్కువ చేసి అంకెలు ప్రకటించారంటే... మసి పూసి మారేడు కాయ చేయడం తప్ప మరేమిటి?

తప్పుడు ప్రచారం చేసుకోవడం తప్ప మరేమిటి?

ఈ అంకెలేంటో, వాస్తవాలేంటో తెలియాలంటే ఇళ్ల స్థలాల పంపిణీ ప్రహసనం ఎలా సాగిందో పరిశీలించాలి.

దొంగ లెక్కల తీరిదీ...

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలనుకోవడం మంచిదే. అయితే అందుకు సంబంధించిన ప్రక్రియ అంతా పారదర్శకంగా జరగాలి. లబ్దిదారుల గుర్తింపు దగ్గర నుంచి, వేర్వేరు ప్రాంతాల్లో స్థలాల సేకరణ దగ్గర నుంచి, పట్టాలు జారీ చేయడం నుంచి, వాటిని పంపిణీ చేయడం వరకు అంతా పక్కాగా, నిజాయితీగా జరిగాలి. కానీ జగన్ ప్రభుత్వం హయాంలో ప్రకటనలు, ప్రచారాల హోరే తప్ప ఈ ప్రక్రియలో ఏదీ సక్రమంగా జరగలేదనే విషయం అడుగడుగునా బయట పడుతూనే ఉంది. ఉదాహరణకు ఏ రాష్ట్రంలోనైనా పేదలు ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని వాటిలో నివాసాలు ఏర్పాటు చేసుకోవడం జరుగుతూ ఉంటుంది. వారి స్థితిగతులను పరిశీలించిన ప్రభుత్వాలు ఆయా స్థలాలను పరిశీలించి, అక్కడి పేదల స్థితిగతులను అంచనా వేసి ఆయా స్థలాలను క్రమబద్ధీకరణ చేస్తుంటారు. నిజానికి ఇది నిరంతర ప్రక్రియ. అయితే అలా ప్రభుత్వ భూములను క్రమబద్ధీకరణ చేయించుకున్న వారి జాబితాలను కూడా జగన్ ప్రభుత్వం ఇళ్ల స్థలాలను పొందిన పేదల జాబితాలో కలిపేసింది. అలాగే ప్రభత్వాలు వేర్వేరు పథకాల ద్వారా ఇళ్లను, స్థలాలను కేటాయించడం కూడా జరుగుతూ ఉంటుంది. అలాంటి పథకాల లబ్దిదారులను కూడా ప్రభుత్వం ఇందులోనే కలిపేసింది. ఇంకా విచిత్రం ఏమిటంటే కొన్ని చోట్ల ఇవ్వడానికి భూములు లేకున్నా ఆయా ప్రాంతాల్లో గుర్తించిన లబ్దిదారుల పేర్లను కూడా ఈ జాబితాలోనే కలిపేశారు. ఇంకా దారుణం చెప్పాలంటే మరణించిన వారి పేర్లు, తమకు పట్టాలు వద్దన్న వారి పేర్లు కూడా కలిపేశారు. అలాగే చాలా చోట్ల హడావుడిగా సభలు నిర్వహించి పట్టాల పంపిణీ అయితే చేశారు కానీ, వారికి ఆయా స్థలాలను అప్పగించనే లేదు. అంటే రాజకీయ ప్రచారం కోసం జరిగిన హంగామా అన్నమాట. అలా స్థలాలు ఎక్కడో తెలియకుండానే కేవలం పట్టాలు అందుకున్న వారి పేర్లను కూడా కలిపేశారు. దాంతో అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి చేసిన ప్రకటనలో ఏకంగా 30 లక్షల మందికి పైబడిన భారీ అంకెలు కనిపించాయి. ఇది ప్రజలను మభ్య పెట్టడం తప్ప మరేమీ కాదని విపక్షాలు విమర్శిస్తున్నాయి.

తతంగం జరిగిందిలా...

వైకాపా అధికారంలోకి వస్తే 25 లక్షల మంది పేదలకు ఇంటి స్థలాలు ఇస్తామని ఎన్నికలకు ముందు ఊదరగొట్టారు. జగన్ సర్కారు అధికారంలోకి రాగానే అందుకు సంబంధించిన ప్రక్రియ కూడా మొదలైంది. లబ్దిదారులను ఆహ్వానించడంతో ఏకంగా 42 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరందరికీ స్థలాలు ఇవ్వాలంటే కనీసం 70 వేల ఎకరాల భూమి అవసరమవుతుందని తేలింది. అంత భూమి ప్రభుత్వం దగ్గర లేకపోవడంతో రకరకాల నిబంధనలు, షరతుల పేరిట వచ్చిన దరఖాస్తులను వడబోస్తే ఆ సంఖ్య 30,29,171గా తేలింది. వీరికి దాదాపు 50,782 ఎకరాలు అవసరమవుతాయని తేల్చారు. ఇందుకోసం 25,433 ఎకరాల ప్రభుత్వ భూమిని, మరో 25,359 ఎకరాల ప్రైవేటు భూమిని సేకరించాలని నిర్ణయించారు. ఈ భూముల సేకరణకు దాదాపు 16,500 కోట్ల రూపాయలు ఖర్చవుతుందని అంచనాలు కూడా సిద్ధం చేశారు. ఇంతవరకు బాగానే జరిగినా ఇక్కడే అనేక అవకతవకలు చోటు చేసుకున్నాయి. ఎకరం లక్ష రూపాయల ధర కూడా పలకని భూములను పది లక్షలు అంతకు పైగా ధర చెల్లించి కొనుగోలు చేశారు. అంటే అసలు ధర కన్నా దాదాపు పది రెట్లు అధికంగా ప్రజా ధనాన్ని వెచ్చించారన్నమాట. ఇలా స్థల సేకరణలో సొంత పార్టీ నాయకులే లబ్దిపొందారనే ఆరోపణలు సర్వత్రా వినిపించాయి. అంటే పేదల పేరు చెప్పి స్థలాలు సేకరించడంలోనే కోట్లాది రూపాయల సొమ్ము చేతులు మారిందన్నమాట. స్థలాల పంపిణీ కోసం సిద్ధం చేసిన ప్రభుత్వ, ప్రైవేటు స్థలాల విలువ రూ.26 వేల కోట్లకు పైగా ఉంటుదని అప్పట్లో ఘనంగా ప్రకటించి ప్రచారం చేసుకున్నారు కూడా. మొత్తానికి 2020లో ఇళ్ల స్థలాల పంపిణీని సర్కారు అట్టహాసంగా ప్రారంభించింది. అలా స్థలాలు అందుకున్న వారి సంఖ్య నికరంగా చూస్తే 14,52,160 మాత్రమే. మరి అంతకు రెట్టింపుగా అసెంబ్లీ ప్రకటన ఎందుకు జరిగిందో చూద్దాం. 2019కి ముందు, ఆ తర్వాత ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని వాటిని క్రమబద్ధీకరణ చేసుకునేందుకు 4,63,000 మంది దరఖాస్తు చేసుకున్నారు. అలాగే 2.75 లక్షల టిడ్కో గృహాల లబ్దిదారులను కూడా కలిపేశారు. ఇక ఇళ్ల స్థలాలు వద్దంటూ 42 వేల మంది తిరస్కరించినప్పటికీ వారి పేర్లను తొలగించలేదు. లబ్దిదారులుగా ఎంపికై పట్టాలు తీసుకోకుండానే మరణించిన దాదాపు 25,097 మంది పేర్లను కూడా తొలగించలేదు. ఇక లబ్దిదారులుగా ఎంపికైనప్పటికీ ఇంకా పట్టాలు పొందని వారు 4,43,143 మంది ఉన్నారు. అలాగే పట్టాలు ఇచ్చినా స్థలాల పొజిషన్ ఇవ్వడానికి భూమి లేని వారు 1,19,634 మంది ఉన్నారు. పట్టాలు తీసుకున్నా ఇంకా తమ స్థలం ఎక్కడుందో తేలని వారు ఇంకో 47,422 మంది ఉన్నారు. కోర్టు కేసుల్లో ఇరుక్కున్న భూమికి సంబంధించిన లబ్దిదారులు మరో 1,61,715 మంది ఉన్నారు. ఇలా వీరందరినీ తొలగించి చూస్తే వాస్తవానికి స్థలాలు పొందిన వారి సంఖ్య కేవలం 14,52,160 మంది మాత్రమే అని తేలుతోంది.

వాస్తవాలు ఇలా ఉండగా... కేవలం ప్రచారం కోసం, ప్రజలను మభ్యపెట్టడం కోసం, ఎన్నికల ముందు ఘనంగా ప్రకటించుకోవడం కోసం ముఖ్యమంత్రి జగన్ అసెంబ్లీలో ఏకంగా 30,29,171 మందికి స్థలాలు ఇచ్చామంటూ చాటుకోవడం ఎంత వరకు సమంజసమని పరిశీలకులు, ప్రతిపక్ష నాయకులు ప్రశ్నిస్తున్నారు. అంకెల గారడీతో, మాటల బురిడీతో కాలక్షేపం చేసే వైకాపా ప్రభుత్వం దగ్గర ఈ ప్రశ్నకు సమాధానం లేదు!

ఓటరు చైతన్య యాత్ర

ఓటరు మహాశయా!
ఓటు విలువ తెలుసుకో....
నీ హక్కులను కాలరాసే
నీచ రాజకీయాలకు స్వస్తి పలుకు
నోటుకు మరిగి ఓటు విలువ దిగజార్చుకోకు
ఆత్మాభిమానం తాకట్టు పెట్టుకుంటే
'ప్రశ్నించే' హక్కును కోల్పోతావు ఓటరన్న..!!
ఆలోచనలకు పదును పెట్టి
నీ లోచనలకు మర్మమియ్యక
ప్రగతి బాటలకు పునాది వేసుకోని
మార్పును పెనవేసుకొనే ఆయుధమే ఓటు హక్కు సోదరా!
నాయకుల ఉత్తుత్తి మాటలకు మోసపోక
నీ మనస్సును సోమరిపోతును జేయక
మంచి చేసే నాయకుడికే మన ఓటు తమ్ముడా!
మభ్యపెట్టే వరాలకు లొంగబోకు
డబ్బు,మద్యం తీసుకొని నీ నడ్డి విరుచుకోకో....
నీ పిడికిలి బిగియించి నీ కంఠం పెకిలించి
అభివృద్ధి సాధనకై చేయి చేయి
కలపవోయి....
నీవేసే ఓటు రాజ్యాంగం నీకిచ్చిన హక్కు
దోపిడీదారులను గెలిపిస్తే
నీ జుట్టును మెలిపెట్టి నేలను నాకిస్తారు జూసుకో....
ఓటరు మహాశయా!
కాసులకు లొంగిపోయావా
నీ ఆలుపిల్లల బతుకంతా 5 చక్రాల కింద నలిగిపోతోంది
జర సుదురాయించుకో ఓటరన్న
ధనిక పేద తారతమ్యం లేదంటాడొక్కడు
పేదోని డొక్క చింపి రాజ్యమేలుతాడి%శీ%కొక్కడు
మన కండ్లల్లో కారం గొట్టి కోట్లకు పడగలెత్తుతాడు మరొక్కడు
ఓటర్లరా! జర భద్రం
నంగనాచి రాజకీయ నాయకుల మోచేతి నీళ్లు తాగక
నీ చేతివాటం చూపించే తరుణమిది
ఓటర్లంతా చైతన్య కిరణమై దూసుకొస్తే
జగమంత దద్దరిల్లే....!

– డా.ఓర్సు రాజ్ మానస

దాడి చేసిన వారిని శిక్షించాలి

నెల్లూరు, నవంబర్ 20 (జనస్వరం) : ఆత్మకూరు నియోజకవర్గం, దువ్వూరు గ్రామంలో ఇటువంటి అనుమతి, బిల్లులు, అనుమతులు లేకుండా ఇసుక అక్రమంగా తరలిస్తున్న లారీలను ఆపినందుకుగాను జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి నలిశెట్టి శ్రీధర్‌పై గత వారంలో దాడి జరిగింది. దాడిపై కేసు పెట్టి దోషులపై ఇప్పటికి కేసు పెట్టలేదని ఫిర్యాదు చేస్తూ జనసేన పార్టీ జిల్లా నాయకులు జిల్లా కలెక్టర్‌ని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. జాయింట్ కలెక్టర్ వెంటనే స్పందించి దాడి గురించి బాగా వైరల్ అయింది. దీని గురించి ఇంకా ఏ కేసు ఎందుకు పెట్టలేదని సంబంధిత పోలీస్ అధికారులు చేత సంగం సిఐకి ఫోన్ చేసి కేసు పెట్టవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవినీతిని ప్రశ్నించే ధైర్యం, సమయం నీకు లేనప్పుడు చాటుగా ఓటుతో శిక్షించు, గత మూడు సంవత్సరాలుగా వైసీపీ పెత్తందారులు సహజ వనరులు దోచుకుంటున్నారు. ఈ విషయమై జనసేన తరఫున ఎన్నిసార్లు ప్రశ్నించినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు చూస్తున్నారు. 5 నెలల కింద కోవూరు గ్రామంలో మినగల్లు గ్రామంలో ఇసుక అక్రమంగా తవ్వి తరలిస్తున్నారని సాక్షాదారాలతో కూడా ఒక పోలీసు అధికారిని ప్రశ్నించినా కూడా దానిపై ఇప్పటికి చర్యలు తీసుకోకపోవడం.. పైపెచ్చు మా మీదే కేసులు కట్టడం చూస్తుంటే వైసీపీ నాయకులపై చట్ట పరిమితులు ఏమి వర్తించవు అనిపిస్తుంది. గత వారంలో ఇసుక సహజ వనరుల అక్రమంగా దోచుకుని తరలించే క్రమంలో లారీలు తమ ఇళ్లపై వెళ్తూ పేదల ఇల్లు పగుళ్లు గుర్రై కూలిపోతున్నాయి. అసలు మీ ఇసుక రవాణాకు సంబంధించిన బిల్లులు ఏవి అనుమ తులు ఉన్నాయా అని న్యాయంగా ప్రశ్నించిన జిల్లా ఆత్మకూరు నియోజకవర్గం ఇన్చార్జి మా నలిశెట్టి శ్రీధర్ అన్నపై దాడి చేయడం హేయమైన చర్య. దాడి జరిగిన విషయం ప్రపంచమంతా తెలిసినప్ప టికీ ఏమీ జరగనట్టు పోలీసులు ఇప్పటిపై కేసు కేసు కట్టకపోవడం చూస్తుంటే వైసిపి మన రాష్ట్రాన్ని క్రైమ్ క్యాపిటల్ గా తయారు చేస్తుంది అనిపిస్తుంది. ఈ విషయమై దాడి చేసిన దోషులపై కేసులు కట్టాలి.

గిరిజన ప్రాంతాల్లో తాగునీటి సమస్యను తీర్చలేని అసమర్థ వైసీపీ ప్రభుత్వం

పాడేరు, నవంబర్ 20 (జనస్వరం) : చింతపల్లి, బెన్నవరం గ్రామస్తుల పిలుపు మేరకు ఆ గ్రామాన్ని సందర్శించిన జనసేనపార్టీ పాడేరు ఇన్చార్జ్ డా..గంగులయ్య. ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ గ్రామాల పరిస్థితులు, అభివృద్ధి అనేమాటలు కేవలం పేపర్లలో మాత్రమే కానీ వాస్తవ రూపంలో కనిపించటం లేదన్నారు. ప్రధాన సమస్య తాగునీటి ఎద్దడి ఉందన్నారు. అయితే సుమారు 25లక్షలతో జలజీవన్ మీషన్ ఏర్పాటు చేసి గ్రామానికి తాగు నీటి అందించే ఏర్పాటు ఉన్నప్పటికీ నిర్మాణంతో సరిపెట్టారు కానీ ఇప్పటి దాకా ప్రారంభం చేసిన పాపాన పోలేదు. ఇదేమి వైఖరంటూ గంగులయ్య ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ప్రజాధనం వృధా చేయడమంటే ఇదే ఇటువంటి పనులు ఎలా చేయగలుగుతున్నారన్నారు. మేము నియోజకవర్గ పరిధిలో చాలా గ్రామాలను సందర్శంచాం. మార్పు కోసం అదివాసి ప్రజలు ఆలోచన చేస్తుందన్నారు. విద్యావంతులైన యువత ఎంతో వేదనతో ఉన్నా కూడా మన ప్రాంతం మన ప్రజలు వారి స్థితిగతులపై సంపూర్ణంగా అవగాహన ఉన్న యువకులు నేడు గ్రామాల్లోని వున్నారు. కారణం ప్రభుత్వాలు వారికి సరైన ఉపాధి కల్పించకపోగా వారి ఉద్యోగాలకు కల్పతరవులాంటి జీవోలు రద్దు చేస్తున్న కూడా స్పందించట్లేదు. ప్రభుత్వం అటువంటి కారణాల చేత నేడు గిరిజన యువత మొత్తం జనసేనపార్టీ తరపున ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. గద్దె దించేందుకు తమ శక్తివంచన లేకుండా పోరాడుతున్నారు. మా యువకులకు రాజకీయ అనుభవాలు లేకపోవచ్చు. కానీ గిరిజన ప్రాంతాలను, హక్కులను, చట్టాలనుఎలా రక్షించుకోవాలనే విషయంలో పోరాటపటిమని కనబరిసే సంకల్పం ఉందన్నారు. మీ గ్రామం మార్పు కొరకు ఆలోచన చెయ్యడం శుభసూచకం మీరు మమ్మల్ని స్వయంగా ఆహ్వానించారు. మీ ఆలోచన తీరు ఏమిటో ఇప్పుడు గిరిజన ప్రజలకు తెలుస్తుందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మీరంతా మార్పుకోసం జనసేనపార్టీ ప్రభుత్వ స్థాపన కోసం కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో జనసేనపార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులైన వైసీపీ, కాంగ్రెస్ సానుభూతిపరులు బెన్నవరం గ్రామస్తులకు డా..గంగులయ్య జనసేన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తంగుల రమేష్, లీగల్ అడ్వైజర్ కిల్లో రాజన్, వంతల బుజ్జిబాబు, మసాడి భీమన్న, మసాడి సింహాచలం, దేపురు రాజు, వంతల రాజారావు, కొర్ర భానుప్రసాద్, మజ్జి నగేష్. భాస్కరరావు, రాజారావు, బిల్లా, తదితర జనసైనికులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో జనసైనికుల ముమ్మర ప్రచారం

ఉప్పల్, నవంబర్ 20 (జనస్వరం) : తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉప్పల్ నియోజకవర్గ జనసేన పార్టీ బలపరిచిన బిజెపి ఎంఎల్ఏ అభ్యర్థి ఎన్‌వీవీఎస్ ప్రభాకర్, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, రాష్ట్ర నాయకులు కిషన్ రెడ్డి, రోడ్ షోకు విచ్చేసారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు తమ మద్దతును తెలియజేశారు. అలాగే ఇంటింటికి వెళ్ళి అభ్యర్థి ఎన్‌వీవీఎస్. ప్రభాకర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉప్పల్ నియోజకవర్గ కో ఇంచార్జ్ శివ కార్తీక్, కే.శేషు, నాగరాజు, రాంబాబు, కే.నరేష్, శేఖర్, రామ్మోహన్, లలిత రాణి, జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో జనసేన ఇంటింటికీ ప్రచారం



శ్రీకాళహస్తి, నవంబర్ 20 (జనస్వరం) : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ – టీడీపీ అధినేత చంద్ర బాబు ఆదేశాల మేరకు భవిష్యత్తు గ్యారంటీ పేరుతో ఉమ్మడి మినీ మానిఫెస్టోను శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా తొట్టంబేడు మండలం ఇలగనూరు హరిజన వాడలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఉమ్మడి మినీ మానిఫెస్టోను వివరించారు. ప్రజలకు వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అవినీతి, అక్రమాలను, దోపిడీలను వివరించారు. రానున్న ఎన్నికల్లో జనసేన – టీడీపీ ఉమ్మడి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. గ్రామంలో రోడ్లు అధ్వాన స్థితిలో ఉందని, డ్రైనేజ్ కాలువలు అస్సలు లేక ఇబ్బందులు పడుతున్నట్టు సమస్యలు తెలిపారు. ప్రభుత్వం వచ్చిన 3–6 నెలల్లో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల మండల అధ్యక్షులు కొప్పల గోపి, ప్రధాన కార్యదర్శి పేట చంద్ర శేఖర్, ఐటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్, నాయకులు తోట గణేష్, పేట చిరంజీవి, శారద, కవిత, లక్ష్మి, బత్తెమ్మ, రవి కుమార్ రెడ్డి, నితీష్, జ్యోతి రామ్, రాజేష్, సురేష్, గురవయ్య, హేమంత్, దినేష్, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీలోకి బీఎస్పీ నాయకురాలు చేరిక

నూజీవీడు, నవంబర్ 20 (జనస్వరం) : అగిరిపల్లి మండలం పొలసానిపల్లి గ్రామానికి చెందిన బిఎస్‌పి నియోజకవర్గ మాజీ వైస్ ప్రెసిడెంట్ ధనలక్ష్మి నూజివీడు జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి మరీదు శివరామకృష్ణ, ముమ్మలనేని సునీల్ కుమార్, బండారు రాజు, వీర మహిళ నాయకురాలు జక్కుల. లక్ష్మి సమక్షంలో నూజివీడు నియోజ కవర్గ పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీలోకి వారిని కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానం పలికారు. నూజివీడులో పార్టీ బలో పేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, పవన్ కళ్యాణ్‌ని ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా, మహిళల సమస్యల మీద పని చేస్తానని ధనలక్ష్మి తెలిపారు. అగిరిపల్లి మండల కార్యదర్శి కోండిశెట్టి శీను, విజయ్, నూజివీడు మండల కార్యదర్శి ఎస్కే నాగూర్, టౌన్ మైనారిటీ నాయకులు ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

అన్నమయ్య డ్యాంను పట్టించుకోని ప్రభుత్వం

రాజంపేట, నవంబర్ 20 (జనస్వరం) : ఉమ్మడి కడప జిల్లా రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గంలో అన్నమయ్య విపత్తు జరిగి రెండు సంవత్సరాలు కావస్తున్న సందర్భంలో మరొక మారు జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని తలపెట్టడం జరిగింది. జనసేన నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వంలో ఏమాత్రం చలనం లేదు. ఆశ్రయం కల్పించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యపు వైఖరిని ఎండగట్టుతూ ఈ పర్యటన సాగింది. సర్వస్వం కోల్పోయిన బాధితులకు రెండు సంవత్సరాలు పూర్తవుతుంది. ఈ ప్రభుత్వం నుంచి ఏమాత్రం సహాయం చేయలేని పరిస్థితి తు తూ మంత్రంగా సాయం చేస్తే సరిపోదు. నిరాశ్రాయులకు ఆశ్రయాలు కల్పించడంలో ఈ విధమైనటువంటి ప్రభుత్వ నిర్ణయాలు చాలా దారుణంగా ఉన్నాయి కొండలకు గుట్టలకు పరిమితం చేశారు మనుషులను మనుషులు సంసారాలు చేసే చోట ఇల్లు ఉంటే బాగుండు గుట్టల మీద ఇండ్లు కట్టుకొని. బాగుపడిన సందర్భాలు లేవు ఈ విషయమై ప్రభుత్వానికి పూర్తిగా వ్యతిరేకంగా అక్కడ నివసిస్తున్న ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. మన ఉమ్మడి ప్రభుత్వం వస్తే ముందస్తుగా అన్నమయ్య డ్యాం బాధితులకు న్యాయం చేస్తామని చెప్పి భరోసా కల్పిస్తూ వారికి మేము అండగా ఉంటామని చెప్పి మాట ఇవ్వడం జరిగింది. గ్రామస్తులతోపాటు ఎన్ఆర్ఐ జనసైనికులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రామయ్య, జగపతిబాబు, శివరామ్, నరసయ్య, స్థానిక గ్రామస్థులు, మహిళలు, జనసైనికులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.. జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ సయ్యద్ ముకరం చాన్, జనసేనపార్టీ ఉమ్మడి కడప జిల్లా కోఆర్డినేటర్ సుంకర శ్రీనివాస్, జనసేనపార్టీ సీనియర్ నాయకులు శ్రీ రామ శ్రీనివాస్, రాజంపేట జనసేన పార్టీ సమన్వయకర్త అధికార దినేష్, యువ నాయకుడు గురివిగారి వాసుదేవ, కొట్టే శ్రీహరి, నాగార్జున, హేమంత్, మస్తాన్ కడప జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి గురివిగారి వాసుదేవ, నరేంద్ర, పత్తి విస్సు,యువ నాయకులు గోపాల్ రాజంపేట నాయకులు పొలిశెట్టి శ్రీనివాసులు, పలుకూరు శంకర్ మైనార్టీ నాయకులు లతీఫ్, మహబూబ్ భాష, బీసీ నాయకులు చౌడయ్య.యువ నాయకులు జెట్టి మస్తాన్ పాల్గొన్నారు.

చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ రావడం హర్షణీయం

- సత్యం గెలిచింది.. అసత్యంపై యుద్ధం ప్రారంభమైనది
- సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర నేత ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు

విజయవాడ, నవంబర్ 20 : చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ రావడం హర్షణీయమని న్యాయస్థానాల్లో తప్పుడు కేసులు నిలబడవని టీడీపీ సీనియర్ నేత, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా స్థానిక సాగుసంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబును ఆధారాలు లేని స్కిల్ డెవలప్మెంట్ కేసులో 53 రోజులు జైల్లో ఉంచటం చాలా దురదృష్టకరమని, టీడీపీ మాత్రమే కాదు పక్క రాష్ట్రాలు, భారత దేశ, వివిధ దేశాలలో ఉన్న తెలుగు వారందరూ కూడా వారి సంఘీభావాన్ని తెలియజేస్తూ స్వచ్ఛందంగా ఆందోళనలు నిరసనలు తెలియజేయడం గొప్ప విషయమన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో ముందుగా రూ.470 కోట్లు అవినీతి అని, రూ.370 కోట్లు అని, తరువాత రూ.250 కోట్లని, చివరికి రూ.27 కోట్లుగా తేల్చి టీడీపీ అకౌంట్‌లోకి వచ్చినట్లుగా అసత్య ప్రచారం చేస్తున్నారని, అసలు ఇన్ఫ్రాస్ట్రక్చర్ లేనటువంటి వైసీపీకి రూ.150 కోట్లు విరాళాలు ఉన్నాయని 42 సంవత్సరాల టీడీపీకి ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి వంద రూపాయల సభ్యత్వం ఉంటే ఇప్పటివరకు కోట్ల రూపాయలు వస్తూ ఉంటాయని, మాకు కార్యకర్తల సంక్షేమ నిధి ఉన్నదని, మా దగ్గర రూ. 27 కోట్లు ఉండటం పెద్ద విషయం కాదని, ఈ లెక్కలు అన్నీ కూడా ఎలక్షన్ కమిషన్‌కు అందజేస్తున్నామన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో రాష్ట్ర ప్రభుత్వం ఆరోపించినట్లు షెల్ కంపెనీలు లేవని, ఇదంతా చంద్రబాబు రాజకీయ జీవితంపై చేసే కుట్రకోణమని తెలిపోయిందని, ఇకనైనా సీఎం జగన్ కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని, వైసీపీ నియంత పాలనకు చమరగీతం పాడేందుకు త్వరలోనే చంద్రబాబు ప్రజాక్షేత్రంలోకి వస్తారన్నారు.

కిటకిటలాడిన శివాలయం

పెదకాకాని, నవంబర్ 20 (జనస్వరం) : రాష్ట్రంలోనే పేరుందిన శివాలయాల్లో ఒకటైన పెదకాకానిలోని శ్రీ మల్లేశ్వర స్వామి వారి ఆలయం కార్తీక సోమవారం పురస్కరించుకొని భక్తులతో కిటకిటలాడింది వేకువజాము నుండే భక్తులు యజ్ఞాలబావి వద్ద పుణ్య స్నానాలు ఆచరించి భక్తి శ్రద్ధలతో ఆలయ ప్రాంగములో ప్రదక్షణలు చేసి కార్తీకమాస దీపారాధనలు నిర్వహించారు. శ్రీ మల్లేశ్వరస్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు జరిపించుకున్నారు. భక్తులకు ఏ విధమ్కైన అసౌకర్యాలు కలుగకుండ ఆలయ అధికారులు, పాలకమండలి వారు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. క్యూ లైనులు ద్వారా భక్తులకు స్వామి వారి దర్శనం తర్వితగతిన అయ్యే విధముగా క్యూ లైనులు నడిపారు. కార్తీకమాస మొదటి సోమవారం భక్తుల రాకతో ఆలయంలో కార్తీకమాస సందండి నెలకొంది. ఆలయ సహాయకమిషనర్ ఎన్. శ్రీనివాసరెడ్డి, పాలకమండలి ఛైర్మన్ అమ్మిశెట్టి శివశంకర రావు, సభ్యులు భక్తులకు ఏ విధమ్కైన అసౌకర్యాలు లేకుండా దగ్గరుండి పర్యవేక్షించారు. ఆలయ శానిటేషన్ విషయమై ఎప్పటికప్పుడు ప్రత్యేక శద్ధ వహించారు. శ్రీ స్వామి వారి అన్నప్రసాదం భక్తులు అధిక సంఖ్యలో స్వీకరించారు. గుంటూరు, కృష్ణా జిల్లాల ఉపాధ్యాయుల శాసనమండలి సభ్యురాలు టి. కల్పలతారెడ్డి,దేవదాయశాఖ ట్రిబ్యునల్ చైర్మన్ కె.వి,ఎల్. హరినాథ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మార్కెటింగ్, సహాకారశాఖ సలహాదారు బత్తుల బ్రహ్మానందరెడ్డి, భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్లను దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అధికారులు, పాలకమండలి చైర్మన్ దర్శన ఏర్పాట్లు చేసి శ్రీ స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి, ప్రసాదం అందజేశారు. ఆలయ ప్రాంగణంలో అధిక సంఖ్యలో భక్తులు పొంగళ్ళను శ్రీ స్వామి వారికి నివేదించుకొన్నారు. ప్రభలతో ఆలయ ప్రాంగణంలో మేళతాళాలతో ప్రదక్షణలు చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. కార్తీకమాస సాయం సంధ్య వేళ అర్చక స్వాములు ప్రత్యేక పూజలు అనంతరం కార్తీక ఆకాశ దీపాన్ని ఏర్పాటు చేశారు. పోలీసు, ఫైర్, పంచాయతీ శాఖ వారు సహాయ సహాకారములు అందించారు. పెదకాకాని సిఐ సురేష్ బాబు శాంతి భద్రతలను స్వయంగా పర్యవేక్షించి ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈరోజు వివిధ సేవాల ద్వారా రూ.2,34,580లు, ప్రసాదాల విక్రయం ద్వారా రూ. 2,15,000, స్పెషల్ దర్శనం రూ.1,54,500లు, నిత్య అన్నప్రసాద విరాళాలు రూ.1,17,775 ఇతర సేవలు అన్ని కలుపుకొని రూ.7,18,515లు ఆదాయం వచ్చినదని ఆలయ సహాయకమీషనరు ఎన్.శ్రీనివాసరెడ్డి తెలిపారు.

కారుణ్య నియామక ఉద్యోగ నియామక పత్రాలు కలెక్టర్ అందజేత

కాకినాడ, నవంబర్ 20 (జనస్వరం) : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేస్తూ పలు కారణాలతో మరణించిన నలుగురి ఉద్యోగుల కుటుంబీకులకు సోమవారం కలెక్టరేట్ లో జరిగిన జేకేసీ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా కారుణ్య నియామకం కింద ముగ్గురికి జూనియర్ సహాయకులుగా, ఒకరికి ఆఫీస్ సబార్డినేట్ గా ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ ఉద్యోగం పొందిన అభ్యర్థులు నిబద్ధతతో విధులు నిర్వర్తించాలన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి ఖాళీల సంఖ్య, రోస్టర్, సీనియారిటీ ప్రకారం అభ్యర్థులకు పోస్టింగ్స్ ఆర్డర్స్ ఇవ్వడం జరిగిందని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు.

పండుగలా బీసీవై పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం

మంగళగిరి, నవంబర్ 20 : రాష్ట్రంలో పేద, బలహీన వర్గాల అభివృద్ధికి ప్రత్యామ్నాయ పార్టీగా బీసీవై పార్టీ ఈ ఏడాది జులై 23వ తేదీన ఆవిర్భావిచ్చిందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ అన్నారు. ఆదివారం గుంటూరు జిల్లా మంగళగిరి నగరంలో ఏర్పాటు చేసిన బీసీవై రాష్ట్ర కార్యాలయాన్ని రామచంద్ర యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నాలుగు మాసాలు రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా పర్యటించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్రం విడిపోయాక అధికారం చేపట్టిన పార్టీలు రాష్ట్రాన్ని దోచుకు తిన్నాయని విమర్శించారు. పార్టీని బలోపేతం చేస్తూ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాలపై పోరాటం చేస్తున్నామని తెలిపారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం, మంత్రులు ఎమ్మెల్యేలు దోపిడీ చేస్తున్నారని రామచంద్ర యాదవ్ అన్నారు. విజయవాడ టు పులివెందుల వెళ్లి పోలీస్ స్టేషన్‌లో సీఎం జగన్‌పై కేసు నమోదు చేయనున్నట్లు వెల్లడించారు. జగన్‌తో పాటు ఆ పార్టీ నేతలు అందరిపై కేసులు పెట్టి అక్రమాలకు అడ్డుకట్ట వేస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేసి మా సత్తా వచ్చేమన్నారు. స్థానాల్లో స్థాయిల్లో కొన్ని కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. 48 మంది అభ్యర్థులను తెలంగాణ రాష్ట్రంలో బీసీవై పార్టీ నుండి పోటీలో పెట్టడం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేసి సత్తా చాటుతామన్నారు. స్థానాల్లో స్థాయిల్లో కొన్ని కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. 48 మంది అభ్యర్థులను తెలంగాణలో బీసీవై పార్టీ నుండి పోటీ చేయనున్నట్లు తెలిపారు. టీడీపీ – జనసేన పార్టీలతో కలిపి పోటీ చేస్తారా అని మీడియా అడిగిన ప్రశ్నకు రామచంద్ర యాదవ్ సమాధానం ఇస్తూ రాష్ట్రంలో ఏ పార్టీతో పొత్తు లేకుండా అన్ని స్థానాల్లో సింగిల్‌గా పోటీ చేస్తామని స్పష్టం చేశారు. పెద్దిరెడ్డి అధికారం అడ్డు పెట్టుకొని చేసిన అవినీతిపై కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. చంద్రబాబుపై చర్య కక్ష సాధింపే నని 36 మందిని అరెస్ట్ చేయకుండా ఆయన ఒక్కరిని అరెస్ట్ చేయటం దారుణమన్నారు. టీడీపీ భవిష్యత్‌కి గ్యారెంటీ ఇచ్చి ఉంటే 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చి ఉండేది కాదని, అధికార, ప్రతిపక్ష పార్టీలపై వ్యతిరేకిస్తున్న వారందరూ మా బీసీవై పార్టీ వైపు చూస్తున్నారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర అభివృద్ధి పథంలో తీసుకురావడానికి పార్టీ ఎంతో కృషి చేస్తుందని రామచంద్ర యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. బీసీవై పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో రాష్ట్ర నలుమూలల నుండి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ట్రెండ్ సెట్ చేస్తున్న బీజేపీ

ప్రధాని మోడీ బొమ్మతో..

కమలం గుర్తుతో పెన్నుల పంపిణీ



నంద్యాల, నవంబర్ 20 : అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలు ఈ కార్నెర్లో రాబోతున్న సంఘంలో పార్టీలు ఎవరికి వారు ఓటు బ్యాంకును పెంచుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా నంద్యాల బీజేపీ నాయకత్వం ముందంజలో ఉందని చెప్పటానికి కార్యకర్తలు సంతోషపడుతున్నారు. నంద్యాలలో బీజేపీకి మంచి కార్యకర్తల బలం ఉంది. ప్రస్తుతం ఎంపీటీసీ గాను, నంద్యాల పట్టణ మున్సిపల్ కౌన్సి లర్లు గాను పోటీ చేసి గెలుపొందిన సంఘటనలు ఉన్నాయి. నంద్యాల లో బీజేపీకి చెందిన మోడీ సేన, బీజేపీ నాయకుడు ఫిరంగి బ్రహ్మయ్య ఆచారి ఆధ్వర్యంలో కొన్ని వందల రూపాయల విలువ చేసే పెన్నులను స్టిక్కర్లను పంపిణీకి శ్రీకారం చుట్టారు. నిత్యం అందరికీ ఉపయోగపడే ఈ పెన్నుపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బొమ్మను, బీజేపీ గుర్తు “కమలం”ను ఆకర్షణీయంగా రూపొందించారు. ఈ పెన్నును మోడీ సొంత రాష్ట్రమైన గుజరాత్ నుంచి వందల సంఖ్యలో తెప్పించి కార్యకర్తలకు పంపిణీ చేశారు. టూ వీలర్స్‌కు అతికించుకునేందుకు భారత భద్రత, అభివృద్ధి కొరకు, మరొక్కసారి మోడీ సర్కార్ అని నినాదంతో కూడిన మోడీ పేరుతో ఉన్న స్టిక్కర్ను పంపిణీ చేశారు. బీజేపీ, మోడీ సేన నాయకుడు ఫిరంగి బ్రహ్మయ్య ఆచారి మాట్లాడుతూ భారతదేశానికి మోడీ ఎంతో అవసరమని, అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న మోడీని నంద్యాలలోను ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలకు పోటీచేసి గెలిపించుకునేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రపంచంలోనే భారతదేశానికి ఒక గౌరవ ప్రతిష్టలు వచ్చాయంటే ప్రధాని మోడీ నుంచి వచ్చాయని పేర్కొన్నారు.

స్కిల్ కేసులో హైకోర్టు తీర్పు హర్షణీయం

టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి

లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్

విజయవాడ, నవంబర్ 20 : స్కిల్ కేసులో హైకోర్టు తీర్పు హర్షణీయమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ అన్నారు. సోమవారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎటువంటి సాక్షాలు లేకుండా కక్షపూరితంగా, అక్రమంగా చంద్రబాబును స్కిల్ కేసులో, మిగిలిన కేసులు ఇరికించి, అరెస్టు చేసి, అక్రమంగా జైల్లో నిర్బంధించారు. కానీ 52 రోజులు తర్వాత హైకోర్టు వారు చంద్రబాబు ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని నాలుగు వారాలపాటు మధ్యంతరం బెయిల్ మంజూరు చేసిందని, కానీ ఇప్పుడు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడం, హైకోర్టు తీర్పుపై హర్షం వ్యక్తం చేశారు. సీఎం జగన్ తన తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని లక్షల కోట్లు దోచుకొని ఆర్థిక నేరగాడిగా ముద్ర వేయించుకున్నారని, ఆర్థిక నేరగాడు సీఎం అయితే రాజ్యాంగంలో ఉన్న వ్యవస్థలని భ్రష్టు పట్టిపోవటానికి ఉదాహరణ అక్రమ అరెస్టులు, అక్రమ కేసులు అన్నారు. చంద్రబాబుపై అవినీతి మరక అంటించడానికి జగన్ వేసిన కక్ష పూరిత చర్యలు రాష్ట్ర ప్రజలే కాకుండా దేశం మొత్తం చూసిందన్నారు. జగన్ వ్యవస్థలను మేనేజ్ చేసి, అధికారులతో తప్పుల మీద తప్పులు చేయించి అధికార దుర్వినియోగానికి పాల్పతున్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టి మూడు నెలలు అవుతున్నప్పటికీ, ఇప్పటివరకు సిఐడి వారు ఒక రూపాయి అవినీతి జరిగినట్టు సాక్షం కోర్టు వారికి చూపించలేకపోయారన్నారు. అందుకే కోర్టు వారు చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిందని తెలిపారు. అలాగే సుప్రీంకోర్టులో క్వాష్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్ ఉందని, దేశ అత్యున్నత న్యాయస్థానంలో కూడా కేసులన్నీ క్వాష్ అవుతాయన్న నమ్మకం ఉందని, చంద్రబాబుకి న్యాయం జరిగే విధంగా తీర్పు వస్తుందని, చంద్రబాబు మరల ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తు కోసం రాష్ట్ర పర్యటనలు చేస్తారని భావిస్తున్నామన్నారు. జగన్ అధికారాన్ని అడ్డం పెట్టుకుని చేసిన తప్పులకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

జగన్ ప్రభుత్వంలో రూ.1.64 కోట్ల దోపిడి

- పులివెందుల స్టేషన్ లో ఫిర్యాదు
- ఒక మార్పు కోసం ప్రత్యేక పార్టీ
- బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్

పులివెందుల, నవంబర్ 20 : వైసీపీ పాలనలో ఇప్పటివరకు రూ. 1.64 వేల కోట్ల దోపిడీ జరిగిందని భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఎంగా జగన్ అధికారం చేపట్టాక అరాచక పాలన సాగిస్తున్నారని తెలిపారు. మద్యం, మైనింగ్, ఇసుక, ఎర్రచందనం వంటి వాటిలో అక్రమాలకు పాల్పడ్డారని ధ్వజమెత్తారు. ఈ నాలుగున్నర ఏళ్ల పాలనలో ఏ ఒక్క రంగం కూడా అభివృద్ధి చెందలేదని దుయ్యబట్టారు. రాష్ట్రవ్యాప్తంగా జగన్ పులివెందుల, కడప జిల్లాకు అపకీర్తి తీసుకువస్తున్నారని తెలిపారు. జగన్ స్వార్థ ప్రయోజనాల కోసం ఎంతటి దుర్మార్గానికైనా పాల్పడతారని వెల్లడించారు. చివరకు తల్లి, చెల్లిని కూడా ఇంటి నుంచి గెంటి వేసిన ఘనత జగన్‌కి దక్కిందన్నారు. తండ్రి అధికారం అడ్డుపెట్టుకునే అప్పుడు.. అధికారం చేజిక్కించుకొని ఇప్పుడు.. లక్షలాది రూపాయల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. జగన్ అక్రమాలపై సాక్ష్యాధారాలతో తాను పులివెందుల స్టేషన్లో కేసు పెట్టానన్నారు. ఒక మార్పు కోసం తాను ప్రత్యేక పార్టీ పెట్టానని ప్రజలు గ్రహించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు.

ఘనంగా ముగిసిన పున: ప్రతిష్ట కార్యక్రమం

హైదరాబాద్, నవంబర్ 20 (జనస్వరం) : వెంకటగిరి లోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయ పున: ప్రతిష్ట, పూజా కార్యక్రమాలు రెండవ రోజు గణపతి పూజ కార్యక్రమంతో ప్రారంభం అయింది. తర్వాత మండవ దేవత ఆరాధన, జపం, పారాయణం, అగ్ని ప్రతిష్ట, హెూమం, హారతి ఇంక సాయంత్రం లతచే శ్రీలలిత సహస్ర పారాయణం కార్యక్రమాలతో రెండవ రోజు కార్యక్రమం సంపూర్ణంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో వేద పండితుల ద్వారా ఘనంగా పూజాధి కార్యాలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు దేవాలయ కమిటీ సభ్యులు సుదర్శన్, నర్సింగ్ రావు, శ్రీశైలం యాదవ్, సురేందర్ యాదవ్, బస్వ రాజ్, పులిరాజు, జ్ఞానేశ్వర్, సతీష్, లక్ష్మణ్ రెడ్డి, వేణు శర్మ, చంద్రశేఖర్ శర్మ, సంతోష్ శర్మ పాల్గొన్నారు.

ఎస్.ఏ.ఆర్.ఆర్.యం. ఉన్నత పాఠశాలలో

న్యాయ విజ్ఞాన సదస్సు

చీరాల, నవంబర్ 20 (జనస్వరం) : ప్రపంచ బాలల దినో త్సవాన్ని పురస్కరించుకొని, చీరాల మండల న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో, చీరాల విఠల్ నగర్‌లోని, ఎస్.ఏ.ఆర్.ఆర్.ఎం. ఉన్నత పాఠశాలలో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వీరాంజనేయులు అధ్యక్షతన, న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. బాలలకు సంబంధించిన వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. బాల కార్మిక నిర్మూలన చట్టం, నిర్బంధ ఉచిత విద్యా హక్కు చట్టం, బాల్యవివాహాల నివారణ చట్టం, ఫోక్సో యాక్ట్, మోటార్ వాహనాల చట్టం, తదితర చట్టాల గురించి సవివరంగా విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో చీరాల బార్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షులు, న్యాయవాది కె.వాసుబాబు, న్యాయవాదులు ఏ.సతీష్ రెడ్డి, బి.వినీల, పీ.యల్.వి.యస్.డి.మతీన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వీరాంజనేయులు, పాఠశాల ఉపాధ్యాయులు టీ. నాగేశ్వర రావు, విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

యూసుఫ్ గూడాలో లంకల దీపక్ రెడ్డి పాదయాత్ర

హైదరాబాద్, నవంబర్ 20 (జనస్వరం) : జూబ్లీహిల్స్ బిజెపి అభ్యర్థి లంకాల దీపక్ రెడ్డి, సోమవారం యూసఫ్ గూడ డివిజన్ పరిధిలో యూసఫ్ గూడా బస్తీ నుండి తన పాదయాత్రను చేశారు. యూసఫ్గూడ బస్తీ, ప్రగతి నగర్, మారుతి నగర్, ఎల్ ఎన్ నగర్ తదితర ప్రాంతాలలో ప్రజా సమస్యలు తెలుసుకుంటూ తనకు ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. అవకాశం ఇస్తే నిస్వార్థంగా సేవ చేస్తానని ఈ సందర్భంగా ప్రజల్ని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి సీనియర్ నాయకులు కుంభాల గంగరాజు, ప్రేమ్ కుమార్, బంగారు ప్రశాంత్, బిజెపి డివిజన్ అధ్యక్షులు కొండపల్లి చంద్రమోహన్, బరిగేల జ్ఞానేశ్వర్, పులి రామ్, బడుగు సతీష్, పల్లె బాలరాజ్, వల్సోజ్ చంద్రశేఖర్, చంద్రశేఖర్, శాంతి కుమార్, పవన్, మహిళా నాయకురాలు స్వప్న, నాగమణి, కృష్ణవేణి, హరిణి, కుమారి, కవిత, భవాని, కనకదుర్గ బిజెపి సీనియర్ నాయకులు కృష్ణమూర్తి, ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

“అమర”లో ప్యాంక్రియాస్, ప్యాంక్రియాటిక్ క్యాన్సర్‌పై అవగాహన సదస్సు

ప్యాంక్రియాటిక్ క్యాన్సర్
అవగాహన కార్యక్రమం
లక్షణాలు

రేణిగుంట, నవంబర్ 20 (జనస్వరం) : క్యాన్సర్లను తొలిదశలోనే గుర్తిస్తే నివారించొచ్చని, వాటి లక్షణాలు కనబడితే వెంటనే వైద్యులను సంప్రదించాలని అమర హాస్పిటల్ గౌరనేని రమాదేవి కోరారు. డాక్టర్ గౌరనేని రమాదేవి మాట్లాడుతూ ప్రస్తుత జీవన విధానం, ఆహారపు అలవాట్లు, అధిక ఒత్తిడి, పంటలపై రసాయన ఎరువులు వాడకం పెరగడంతో ఎంతో మందికి క్యాన్సర్ తదితర జబ్బులు వస్తున్నాయని పేర్కొన్నారు. యాంక్రియాటిక్ క్యాన్సర్లు ముందుగా వర్తిస్తే చికిత్స చేయవచ్చు.. డాక్టర్ ముని కృష్ణ తెలిపారు. సర్జరీ మంచి నివారణ చూపిస్తుందని, అమర హాస్పిటల్‌లో అదునాతన లాప్రో స్కోపిక్ శస్త్ర చికిత్స 95 శాతం నుంచి ఫలితాలను అందిస్తుందని తెలిపారు. పండ్లు మరి కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలని, సోడియం తక్కువగా ఆహారాన్ని తినాలని, ధూమపానం, పొగాకు మందు వాడడం హానికరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈఓ డాక్టర్ వేణుగోపాల్, మార్కెటింగ్ మేనేజింగ్ నరసింహరావు, పి ఆర్వో ముని నాదం, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

చీరాల వాసి స్టీవెన్ బాబుకి డాక్టరేట్

చీరాల, నవంబర్ 20 (జనస్వరం) : ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నం, గుంటూరు, ప్రకాశం జిల్లాలలోని, మత్స్యకారుల ఆర్థిక సామాజిక స్థితిగతులపై, పరిశోధనలు చేసినందుకు గాను, చీరాల ఉడ్ నగర్‌కు చెందిన మెడబలిమి.లుక్ స్టీవెన్ బాబుకు, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుండి, అర్థశాస్త్ర విభాగంలో, గౌరవ డాక్టరేట్ (పిహెచ్‌డీ) లభించింది. ఎకనామిక్స్ డిపార్ట్మెంట్ అధ్యక్షులు డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో, పరిశోధనలు నిర్వహించారు. హెచ్.ఓ.డి. కె.మధు బాబు అభినందించారు.

నీటి సమస్యను తీర్చిన డా. విష్వక్సేన్

ఎచ్చర్ల, నవంబర్ 20 (జనస్వరం) : జి.సిగడం మండలం, గంగన్న దోర పాలెం గ్రామంలో తాగు నీరు సమస్య ఎక్కువ ఉండటం, రామాలయం నిర్మాణం కోసం నీరు అవసరం ఏర్పడింది. గ్రామ ప్రజలు ఎచ్చెర్ల నియోజకవర్గ జనసేన నాయకులు (సమన్వయకర్త) రాష్ట్ర కార్యనిర్వహణ వైస్ ప్రెసిడెంట్ డా విష్వక్సేన్‌కి తెలియజేసారు. వెంటనే స్పందించి బోర్‌ను స్వంత నిధులతో వేయించారు. ఆ బోర్‌ను స్విచ్ ఆన్ చేసి గ్రామ ప్రజలకు నీరు అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మీసాల రవి కుమార్, దుర్గారావు, గొర్లె సూర్య, బలరాం, కాకర్ల బాబాజీ, సింహాచలం, అప్పలనాయుడు, శ్రీను, అప్పన్న, రాము, అవినాష్ జనసైనికులు నాయకులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ నగర్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

గురాన అయ్యలు

విజయనగరం, నవంబర్ 20 (జనస్వరం) : వైఎస్ఆర్ నగర్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలని జనసేన నేత గురాన అయ్యలు కోరారు. ఈమేరకు సోమవారం స్పందనలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అయ్యలు మాట్లాడుతూ విజయనగరం పట్టణ పరిధిలో వైఎస్ఆర్ నగర్ ఏర్పడి 14 సంవత్సరాలు అవుతున్నా, మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని మండిపడ్డారు. సుమారు 2500 నివాస గృహాలను కలిగి ఉన్న వైఎస్ఆర్ నగర్‌లో కాలువలు, రోడ్లతోపాటు రక్షిత మంచి నీటి కోసం ట్యాంకు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే వీధి దీపాలు కూడా అంతంత మాత్రంగానే వున్నాయన్నారు. మురుగు నీరు రోడ్లపై నిల్వవుండడంతో పందులు, దోమలు కారణంగా ప్రజలు అనారోగ్యం పాలు అవుతున్నారన్నారు. పలుమార్లు సమస్యల పరిష్కారం కోసం అధికారులకు వినతిని అందించామని, అయినా పరిష్కారం కాలేదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు పిడుగు సతీష్, టి.రామకృష్ణ, కాటం అశ్విని, పితాల లక్ష్మీ, ఏంటి రాజేష్, ఎల్ .రవితేజ, అడబాల వేంకటేష్, దుప్పాడ నరేష్, ఎమ్ .పవన్ కుమార్, పృథ్వీ భార్గవ్, కె.సాయి, కంది సురేష్ కుమార్, మధు తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో గృహాల వద్ద మౌలిక వసతులు కరువు

నెల్లూరు, నవంబర్ 20 (జనస్వరం) : నెల్లూరు నగరంలోని వెంకటేశ్వరపురం వద్దనున్న టి డ్కో గృహాల వద్ద మౌలిక వసతులు కరువయ్యాయని జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నెల్లూరు నగరంలోని 54 వ డివిజన్ వెంకటేశ్వరపురం వద్దనున్న టీడ్కో గృహాల వద్ద జనం కోసం జనసేన మరియు భవిష్యతు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి, నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబులు మాట్లాడుతూ చిన్నపాటి వర్షానికి డ్రైన్ లలోనే మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుందని అన్నారు. నీరు రోడ్డుపై పారడంతో దుర్వాసన వెదజల్లుతుందని తెలిపారు. పలు వీధుల్లో కూడా వీధి లైట్లు వెలగడం లేదన్నారు. చీకటి పడితే లైట్లు లేకపోవడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కనీస సౌకర్యాలు అయిన సైడ్ డ్రైన్ లు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. లేని పక్షంలో జనసేన – తెలుగుదేశం ఉమ్మడి ప్రభుత్వంలో ఈ ప్రాంతం నుంచే అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. తొలుత ఇంటింటికీ వెళ్లి ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో జనసేన – టీడీపీ ఉమ్మడి అభ్యర్థిని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 54వ డివిజన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొట్టె వెంకటేశ్వర్, క్లస్టర్ ఇంఛార్జి షేక్ ఆలియా, డివిజన్ ఇంఛార్జి సుల్తాన్ బాషా, నాయకులు కుక ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

కండ్రికలో "భవిష్యత్తుకు గ్యారెంటీ"

ఇంటింటికి కరపత్రాల పంపిణీ

విజయవాడ, నవంబర్ 20 : 64వ డివిజన్ కండ్రిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుండి "భవిష్యత్తుకు గ్యారెంటీ" అంటూ పాదయాత్రగా ప్రతి ఇంటికి తిరుగుతూ కరపత్రాల ద్వారా వివరించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సెంట్రల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరావు, సెంట్రల్ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొలిశెట్టి వంశీకృష్ణ హాజరైయ్యారు. ఈ సందర్భంగా బోండా ఉమ మాట్లాడుతూ టీడీపీ హాయంలో ఈ సెంట్రల్ నియోజకవర్గంలో తాను అధికారంలో ఉండగా జరిగిన అభివృద్ధే తప్ప ఈ వైసీపీ పాలనలో ఒక్కశాతం కూడా పనులు ముందుకు సాగ లేదు అని, చంద్రబాబు అనుభవమున్న వ్యక్తి, పవన్ కళ్యాణ్ నిబద్ధత కలిగిన వ్యక్తి వీరిరువురి కలయిక రానున్న రోజులలో ప్రజలకు మేలు చేయబోతుందని తెలియజేశారు. జనసేన టీడీపీ కలయికతో వైసీపీ నేతలకు గుండెల్లో దడ మొదలయ్యిందన్నారు. టీడీపీకి మాత్రమే సంపద పెంచడం అభివృద్ధి చేయడం తెలుసు సంక్షేమం – అభివృద్ధి సమపాళ్లలో అమలు చేసి పేదల్ని ధనికులుగా చేయగల సత్తా ఒక్క చంద్రబాబుకి మాత్రమే ఉందని ప్రజాభిప్రాయం కూడా అదేనన్నారు. నవరత్నాలపై జగన్ రెడ్డి చెప్పిన గొప్పలన్నీ ఆచరణలో నీటి మూటలుగా మిగిలిపోయాయని, జాబ్ క్యాలండర్ అని చెప్పి యువతను మోసం చేశారని, వారంలో సీపీఎస్ రద్దు చేస్తానని జిపిఎస్ తీసుకువచ్చారు. చివరకు అది లేక నిరుద్యోగులను జగన్ మోసం చేశారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో జీతాలు, పెన్షన్‌లు కూడా వచ్చే పరిస్థితి లేదని, ఒక్క చాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ నిజస్వరూపం ఈ 4 సంవత్సరాల 8 నెలల కాలంలోనే బట్టబయలైందని, ఇంకా ప్రజలు అమాయకులనే భ్రమలో ధీమాతో తాను ఏమి చెప్పినా నమ్ముతారనుకుంటున్నారని, సెంట్రల్ నియోజకవర్గంలో భవన నిర్మాణ కార్మికులు దాదాపు 50 వేల మంది నివసిస్తున్నారు, గత ప్రభుత్వ హయాంలో ఉచితంగా ఇచ్చిన ఇసుకని ఈరోజు రూ. 20,000 నుంచి 30,000 చేసి లోడు కొనుగోలు చేయలేక కాంట్రాక్టర్లు పనులు ఆపేయడంతో పనులు లేక నిర్మాణరంగం కుదేలు అయిపోయి భవన నిర్మాణ కార్మికులు పస్తులు ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలోనే చంద్రబాబు సుపరిపాలనను తీసుకువస్తామని, మహానాడులో ప్రకటించిన మేనిఫెస్టోలో మహాశక్తి పథకం, తల్లికి వందనం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, పథకాలను ప్రజలకు వివరించి, మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ప్రజా వ్యతిరేఖ విధానాలపై టీడీపీ – జనసేన పోరాటం ఆగదని, వైసీపీ విధానాలు, అవినీతిని ఎక్కడికక్కడ ప్రజలలోకి తీసుకొని వెళ్లి ఒక చైతన్యం తీసుకుని వస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, పరుచూరి ప్రసాద్, వింజమూరి సతీష్, సూరవరపు నాగరాజు,పరస అశోక్, పలగాని భాగ్యలక్ష్మి, పలగాని శివ, మామిళ్ల దిలీప్, ఎస్కే కాజా, ఎస్కే బాబు, తేళ్ల భవాని, సొమ్ము, రవనమ్మ, రేఖ, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కాశీ అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో పూజలు, అన్నసమారాధన

పాయకరావుపేట, నవంబర్ 20 (జనస్వరం) : మండలంలోని గోపాలపట్నం శివారు పెద్దిపాలెం గ్రామంలో కార్తీక సోమవారం సందర్భంగా శ్రీ కాశీ అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా పూజ నిర్వహించినట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ జగతా శ్రీనివాస్ తెలిపారు. కార్తీక మాసంలో నాలుగు సోమవారాలు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈరోజు అన్నదాన కార్యక్రమంకు సిద్ధబత్తుల సత్యనారాయణ సహకరించినట్లు తెలిపారు. అన్నదాన కార్యక్రమంలో పలు గ్రామాల ప్రజలకు పాల్గొన్నారు.

చిన్నారి నిత్య మరణం విషాదకరం

- **బాధిత కుటుంబానికి బాసటగా ఉంటాం**
- **ఎంపీపీ అనూష దేవి, జడ్పిటిసి బాలయ్య, వైసీపీ మండల అధ్యక్షుడు మోరి రవి**

చింతపల్లి నవంబర్ 20 (జనస్వరం) : మండలంలోని అన్నవరం పంచాయతీ కేంద్రంలో సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకున్న అగ్ని ప్రమాద ఘటనలో సజీవ దహనమై మృతి చెందిన చిన్నారి నిత్య (7) కుటుంబానికి బాసటగా ఉంటామని ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య, వైకాపా మండల అధ్యక్షుడు మోరి రవి అన్నారు. సోమవారం అన్నవరం గ్రామంలో చోటు చేసుకున్న విషాద సంఘటనను తెలుసుకున్న వారు అన్నవరం వెళ్ళి బాదిత కుటుంబాన్ని పరామర్శించి నిత్య కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రమాదవశాత్తు చోటు చేసుకున్న అగ్ని కీలల్లో చిక్కిన నిత్య మృతి ఆ కుటుంబానికి తీరని లోటన్నారు. ఇటువంటి సంఘట నలు పునరావృతం కాకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలన్నారు. చలికాలం కావడం వలన చలికాచుకునేందుకు చిన్నారులు మంటల వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించా లన్నారు. నిత్య కుటుంబానికి వైకాపా ప్రభుత్వం బాసటగా ఉంటుందన్నారు. ఈ విషయాన్ని ఇప్పటి కే ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని ఈ సందర్భంగా వారు వివరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా శ్రేణులు అధిక సంఖ్యలో గ్రామస్తులు ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్ కి మళ్లీ జగనే ఎందుకు కావాలి

పాయకరావుపేట, నవంబర్ 20 (జనస్వరం) : మండలంలోని పెద రామభద్రపురం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ కి మళ్లీ జగనే ముఖ్యమంత్రి ఎందుకు కావాలని కార్యక్రమాన్ని త్రిపర్ణ సత్తిబాబు,త్రిపర్ణ శ్రీను, ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో లబ్దిదారుల సంక్షేమ శిలాఫలకం పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు, ఉత్తరాంధ్ర రైతు విభాగం ఇన్చార్జ్, పాయకరావుపేట మండల అధ్యక్షులు చిక్కాల రామరావు హాజరయ్యారు. రామరావు మాట్లాడుతూ ఇంటి వద్దకే వైద్యం 2500మంది జనాభాకు ఒక వైఎస్సార్ విలేజ్ క్లినిక్ మన ఇంటి దగ్గరికి ఫ్యామిలీ డాక్టర్ ఆరోగ్యశ్రీ పరిధిలో 3255 చికిత్సలు ఉచితంగా 14రకాలు పరీక్షలు 105రకాల మందులు కామన్ మ్యాన్‌కు కార్పొరేట్ వైద్యం అందించాలని మన ముఖ్యమంత్రి జగన్ లక్ష్యంతో పని చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా పెద రామభద్రపురం సచివాలయనికి 32కోట్ల 39లక్షలు 12వేల 273రూపాయలు అభివృద్ధి జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పబ్లిక్ వింగ్ దగ్గుపల్లి సాయిబాబా, జెడ్పీటీసి లంకా సూర్యనారాయణ, ఎంపీపీ ఇసరపు పార్వతి తాతారావు, దేవరపు రాజేష్ ఖన్నా, మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ చొడిపిల్లి శ్రీను, సర్పంచ్లు పన్నీర్ బాబ్జి, గంపల సత్తిబాబు వైసిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదంలో బాలిక మృతి

చింతపల్లి, నవంబర్ 20 (జనస్వరం) : మండలంలోని అన్నవరం పంచాయతీ, అన్నవరం గ్రామంలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో ఏడేళ్ల చిన్నారి మృతి చెందిన హృదయ విదారక ఘటన పలువురిని కంటతడి పెట్టించింది. తల్లిదండ్రుల ముందు ఆడుతూ పాడుతూ తిరిగే చిన్నారి తమ కళ్ళ ఎదుటే అగ్నికి ఆహుతి అవుతుంటే ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్న తల్లిదండ్రుల రోదనలు విన్న ప్రతి ఒక్కరూ చలించి పోయారు. దీనికి సంబంధించిన వివరాలను స్థానిక ఎస్సై రామకృష్ణ మీడియాకు వివరించారు. అన్నవరం కి చెందిన గెమ్మెల రాజేష్ తన కుటుంబంతో కలిసి చిన్న పాకలో తినుబండారాలు తయారు చేసే దుకాణాన్ని నడుపుతూ జీవనం సాగిస్తుంటాడు. కాగా సోమవారం అన్నవరం సంత కావడంతో ఉదయం అరిసెలు తయారు చేసేందుకు కట్టెల పొయ్యిని సిద్ధం చేసి దాని మీద నూనె పెట్టి పిండి కలిపేందుకని ఇంటి లోపటికి వెళ్ళగా అక్కడే ఆడుకుం టున్న తన కూతురు నిత్య (7) కట్టెల పొయ్యిపై ఉన్న నూనెలో ప్రమాదవశాత్తు పడింది. నూనె మరు గుతుండడం, కట్టెల పొయ్యి కావడంతో వెంటనే మంటలు పాక అంతట వ్యాపించడంతో పాకలో ఉన్న కట్టెలతో పాటు చెక్క సామాగ్రి మొత్తానికి నూనె తూలి మంటలు చెలరేగాయి. ఇది గ్రహించిన స్థానికులు, తండ్రి రాజేష్ మంటలను ఆర్పేందుకు విశ్వ ప్రయత్నం చేసినప్పటికీ, వంట నూనె మొత్త ం పాకడం వల్ల మంటలు అదుపులోకి రాక తన కుమార్తె కళ్ళ ఎదుటే కాలిపోయిందని తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

రాష్ట్రానికి సీఎంగా జగన్, చీరాలకు ఎమ్మెల్యేగా కరణం వెంకటేష్ అవసరం

- **మున్సిపల్ కౌన్సిలర్ గుంటూరు ప్రభాకర రావు**
- **సంక్షేమ పాలన కావాలంటే ముఖ్యమంత్రి జగన్ రావాలి.**

చీరాల, నవంబర్ 20 (జనస్వరం) : అభివృద్ధి జరగాలంటే రాష్ట్రా నికి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి, చీరాల నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యేగా కరణం వెంకటేష్ అవసరమని, మున్సిపల్ 16వ వార్డ్ కౌన్సిలర్ గుంటూరు ప్రభాకరరావు స్పష్టం చేశారు. సం క్షేమ పాలన కావాలంటే ముఖ్యమంత్రి జగన్ రావాలని, ప్రజా సం క్షేమం, రాష్ట్ర అభివృద్ధి, ముఖ్యమంత్రి జగన్‌తోనే సాధ్యమని, వైసిపి ప్రభుత్వం హయాంలో ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నా రన్నారు. చీరాల నియోజకవర్గ శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి, వైసిపి చీరాల ఇంచార్జీ కరణం వెంకటేష్‌ల ఆదేశాల మేరకు, మున్సిపల్ కౌన్సిలర్ గుంటూరు ప్రభాకరరావు అధ్యక్ష తన, చీరాల మున్సిపల్ పరిధిలోని క్లస్టర్–2లో, పాపరాజుతోట–1 సచివాలయం పరిధిలో, నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కి జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. పార్టీ జెండాను, సంక్షేమ పథకాల ఫ్లెక్సీని ఆవిష్కరించి, కరపత్రాలను పంపిణీ చేశారు. హాజరైన అతిధులందరికీ, మర్యాదపూర్వకంగా ఘనంగా సన్మానం చేశారు. కార్యక్ర మంలో మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు, చీరాల పట్టణ అధ్యక్షులు–2 గుంటూరు మాధవరావు, వాణిజ్య విభాగ అధ్యక్షులు చీమకుర్తి బాలకృష్ణ, జేసీఎస్ పట్టణ ఇంచార్జీలు దాసరి రామకృష్ణ, కోఆప్షన్ సభ్యులు షేక్ కబీర్, కలవకూరీ యానాదిరావు, శిఖాకొల్లి వెంకటేశ్వర్లు, చేబ్రోలు బాబాజీ, మా మిడాల సుబ్బారావు, చిలుకోటి శ్రీను, మేడూరీ శివ, ఎం.శివ కుమార్, నోడల్ ఆఫీసర్ శివ వాణి, మున్సిపల్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, సచివాలయ కన్వీనర్లు, మెప్మా సిబ్బంది, వాలంటీర్లు, గృహసారధులు తదితరులు పాల్గొన్నారు.

కుప్పంలో కుమ్మేసిన చీరాల తోట కాత్యాయనీ మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులు

- **విశేష ప్రతిభ కనబరిచి, ప్రశంసా పత్రాలు అందుకున్న చీరాల విద్యార్థులు**
- **వీక్షకులను అబ్బురపరిచేలా విన్యాసాల ప్రదర్శన**

చీరాల, నవంబర్ 20 (జనస్వరం) : సీనియర్ మార్షల్ ఆర్ట్స్ మాస్టర్, ఇంటర్నేషనల్ కోచ్, ఇండియన్ కాంటినెంటల్ ప్రెసిడెంట్, కరాటే ఇండియా చీఫ్ టెక్నికల్ డైరెక్టర్ క్యోషి, బ్లాక్ బెల్ట్ 8వ డాన్, ఇండియన్ యమగుచి బిరుదాంకితులు, కరాటే భీష్మ హాన్షి టి.వి.రమణ యే కాకుండా, అతని శిష్యులు సైతం, అంతర్జాతీయ స్థాయిలో విశేష ప్రతిభ కనబరిచి, వీక్షకులు ఆశ్చర్యచకితులై పోయేలా, పలు విన్యాసాలు ప్రదర్శిస్తూ, పలు ప్రశంసలు, బహుమతు లు పొంది, అంతర్జాతీయ స్థా యిలో చీరాల పేరు మార్మోగిపోయేలా చేశారు. ఈ క్రమంలో కుప్పంలో జరిగిన కరాటే విన్యాసాల ప్రదర్శనలో, చీరాల తోట కాత్యాయనీ మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి, పలు పతకాలు సాధించి, రాష్ట్రవ్యాప్తంగా మరోసారి తోట.కాత్యాయనీ మార్షల్ ఆర్ట్స్ ట్రైనింగ్ సెంటర్ పేరు మార్మోగేలా చేశారు. కుప్పం పట్టణంలో, ర్యు క్యూ కోబుడో షింబుకాన్ అండ్ షోరిన్ ర్యు మ్యూకెన్ కాయ్ – ఒకినవా, జపాన్ కరాటే సౌత్ ఆసియా చీఫ్ రెన్షి డాక్టర్ కోబుడో ఏ. యస్. కృష్ణమూర్తి, శాస్త్రీయ సంగీత కళాకారిణి శ్రీమతి తోట కాత్యాయిని మార్షల్ ఆర్ట్స్ ట్రై నింగ్ అకాడమీ ఫౌండర్, ట్రెడిషనల్ అండ్ స్పోర్ట్స్ షోటోకాన్ కరాటే – డో ఆర్గనైజేషన్ భారత కాంటినెంటల్ ప్రెసిడెంట్ అండ్ ర్యు క్యూ కోబుడో షింబుకాన్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రా ల చీఫ్ హాన్షి టి.వి.రమణల శిక్షణా శిబిరాన్ని, ట్రెడిషనల్ అండ్ స్పోర్ట్ షోటోకాన్ కరాటే – డో ఆర్గనైజేషన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ షిహాన్ యమ్.ఏకాంబరం, బ్లాక్ బెల్ట్ 5వ డాన్, ఇన్‌స్ట్రక్టర్స్ జ్యోతిష్ కిరణ్, మోక్షిత్ కిరణ్ ల ఆధ్వర్యంలో, "బో (లాంగ్ స్టిక్)" సెమినార్ అండ్ ట్రైనింగ్ కాంప్‌ను చిత్తూరు జిల్లా కుప్పం పట్టణంలో నిర్వహించారు. ట్రైనింగ్ క్యాంపునందు "బో", "నున్ చాకు" కిహన్స్, ఇంటర్నేషనల్ కటాస్ అయిన "ఆకామినే నో బో కిహన్ కటా ఇచ్చి", మై జాటో నో నున్ చాకు నేర్పించారు. ఒకినవా దేశంలో ఆయుధ కళ పుట్టుక, అభివృద్ధి, వాటిని ప్రాచుర్యంలోకి తెచ్చుటకు, మాస్టర్స్ చేసిన కృషి, ఫలితాలు మనం సాధించాలంటే, శ్రద్ధతో అభ్యాసం చెయ్యాలని, డాక్టర్ కోబుడో ఏ.యస్. కృష్ణమూర్తి తెలిపారు. హాన్షి టి.వి.రమణ మాట్లాడుతూ ప్రకృతి, ప్రపంచం, పూర్వికులు తమ జీవితాలను ధారపోసి అందించారన్నారు. ఆ అభివృద్ధిని మేము మీ వద్దకు తీసుకువస్తున్నామని, మీరు మరింత గొప్పగా మీ తరువాత తరాలకు అందించాలని, చాలా మంది దీన్ని వ్యాపారం చేస్తున్నారని, ఆత్మ సాక్షిగా మనం మంచి మాస్టర్స్‌ని ఎంచుకుంటే, మంచి ఆర్ట్ నేర్చు కోగలమని, నేను ఎంచుకున్న మాస్టర్స్ అందరూ గొప్పవారవ టం వల్ల, అత్యధిక సిలబస్ నేర్చుకుని నేర్పిస్తున్నానని, నేర్చుకోకుండా మాస్టర్స్ అయ్యే వారి సంఖ్య పెరిగి పోతుందని, వారి బారినుండి పేరెంట్స్, పిల్లలు, ప్రభుత్వం కూడా జాగ్రత్త వహించకపోతే, కళ అంతరిస్తుందని, కళ అంతరించాక, ఏమి చేసినా ప్రయోజనం ఉండదని, హాన్షి రమణ ఆవేదన వ్యక్తం చేశారు. కొబుడో క్యాంప్ లో పాల్గొన్న విద్యార్థులకు, సౌత్ ఆసియా టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కోబుడో ఏ.యస్.కృష్ణమూర్తి సర్టిఫికేట్ లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏ.యస్. కృష్ణమూర్తిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల విద్యార్థులు కార్తీక, తేజేస్విని, తెరెసా, సో హన్ హర్ష, చిరంజీవి, తేజుల్, వేద సీయోన్, నిరంజన్, సశ్విన్ సూర్య, దేవాన్ష్, పునీత్ కుమార్, పూజిత్, చరణ్ తేజ, సాయి, డోనేష్, మనీష్, శశాంక్, చిరంత్, విఘ్నేష్, పునీత్ సాయి, జాయ్ ఫిన్, చేతన్, వెంకట్, దినేష్ కుమార్‌లు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణతో అసమాన ప్రతిభ

ఉచిత శిక్షణను ఇచ్చి, అసమా న ప్రతిభ కనపరిచేలా, కరాటే వీరులను తీర్చిదిద్దిన గురువు కరాటే భీష్మ, హాన్షి టీవీ రమణ మాట్లాడుతూ, నేడు ఆరోగ్యం సంరక్షణ కొరకు వ్యాయామం, దానితో పాటు ఆత్మరక్షణ నిచ్చేది, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన, 8000మెళుకువలున్న, అతి పెద్ద యుద్ధ కళ కరాటే మాత్రమేనని, దీనిలో మరింత రాటుతేలాలంటే, కొబుడో (ఆయుధముల కళ) అధ్యయనం తప్పనిసరి అని, ఈ కరాటే, కొబుడో కళలకు యూనివర్సిటీ సర్టిఫికెట్, డిప్లొమా, పీజీ డిప్లొమా కోర్సు లను ప్రారంభించినట్లు తెలుపుతూ, యుద్ధకళల పట్ల చీరాల పట్టణ ప్రజలు అవగాహన పెంచుకోవాలని, రియల్ ఆర్ట్స్‌ని గుర్తించాలని, అభివృద్ధికి చేయూతను అందించాలని కోరారు.

ఘనంగా ముగిసిన 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

పాయకరావుపేట, నవంబరు 20 (జనస్వరం) : పట్టణంలోని డాక్టర్ వైఎస్ఆర్ శాఖా గ్రంథాలయంలో సోమవారం 56 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ముగిసాయి. ఈ నెల 14 నుంచి 20 వరకు నిర్వహించిన ఈ వారోత్సవాలలో విద్యార్థులకు భగవద్గీత శ్లోకాలు, వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొని గెలుపొందిన విధ్యార్ధులకు ముఖ్య అతిథుల చేతుల మీదగా బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాయకరావుపేట సిఐ పాలిని అప్పలరాజు హాజరయ్యారు. ఈ సంధర్భంగా సిఐ అప్పలరాజు మాట్లాడుతూ.. నేటి తరం విధ్యార్థులు అన్ని రంగాలలో రానిస్తున్నారని కానీ సెల్ ఫోన్ మోజులో పడి వారి భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని అన్నారు. విజ్ఞానాన్ని పెంపొందించే గ్రంథాలయాలు మన రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో ఉన్నాయని కానీ మన పాయకరావుపేటలో ఉన్న శాఖా గ్రంధాలయం ఆహ్లాదకరమైన వాతావరణంలో నెలకొల్పారని, ఇటువంటి గ్రంథాలయంలో లభ్యమయ్యే పుస్తకాలను ప్రతి విధ్యార్ధి పఠించి తమ జ్ఞానార్జనను పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు లోను కాకుండా ఉండాలని, తల్లిదండ్రులు పిల్లలకు అవసరమైన మార్గదర్శకత్వం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా విచ్చేసిన బిజెపి నాయకులు, ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ తోట నగేష్ మాట్లాడుతూ సాంకేతిక విజ్ఞానంతో పాటు మనం అక్షరజ్ఞానాన్ని కూడా పెంపొందించుకోవాలని వార్తా పత్రికలను చదవడం వల్ల అక్షర జ్ఞానం అలవడుతుందని, అందు వలన ప్రతీ విధ్యార్థి పత్రికలను చదవడం అలవాటు చేసుకోవాలని అన్నారు. అనంతరం వివిధ పోటీలలో విజేతలుగా ఎంపికైన విధ్యార్థినీ, విధ్యార్థులకు ముఖ్య అతిథి సి ఐ అప్పలరాజు చేతుల మీదగా బహుమతి ప్రధానం చేశారు ఈ వారోత్సవాలకు సహాయ సహకారాలు అందించిన గ్రంథాలయ కమిటీ సభ్యులను సి ఐ అప్పలరాజు, తోట నగేష్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా శాలువాలతో సత్కరించారు. ఈ సంధర్భంగా చిన్నారి చరిష్మా నృత్య ప్రదర్శన సభికులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ విశ్రాంత ఉద్యోగి ఎన్ వి ఎస్ మూర్తి, గ్రంథాలయ అధికారి వామాల లక్ష్మణరావు (శ్రీను), ఆర్ వి రత్నం, తేజోమూర్తుల వెంకటేశ్వరరావు, ఎన్ సీతారామయ్య, అచ్యుతరామయ్య, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

ప్రధాన మంత్రి అవాష్ యోజన పధకాన్ని సద్వినియోగం చేసుకోండి.

చింతపల్లి సర్పంచ్ దూరియా పుష్పలత

Awaas Diwas/Awaas Saptah - 2023
20.11.2023 to 26.11.2023
లబ్ధిదారుల అవగాహన వారోత్సవాలు

చింతపల్లి నవంబర్ 20 (జనస్వరం) : గిరిజన ప్రజలు ప్రధాన మంత్రి ఆవాష్ యోజన, ఆవాస్ దివాస్, ఆవాస్ సప్తాహ్ గ్రామీణ పథకాన్ని సద్వినియొగం చేసుకోవాలని చింతపల్లి సర్పంచ్ దూరియా పుష్పలత అన్నారు. ప్రధాన మంత్రి అవగాహన వారోత్సవాల సందర్భంగా సోమవారం చింతపల్లి చిలకలమామడిలో జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధాన మంత్రి అవాస్ యోజన, ప్రధాన మంత్రి గ్రామీణ పథకంలో మంజూరు అయిన గృహాల లబ్ధిదారులు వారు నిర్మించుకున్న గృహాలకు దశల వారీగా నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ షేక్ నాజర్ వల్లి, స్వచ్చాంద్ర డైరెక్టర్ షేక్ మీరా హౌసింగ్ ఏఈ సాయి, హౌసింగ్ఇన్స్పెక్టర్ రమణ, రాజారావు, చిలకల మామిడి గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా జెండా అవిష్కరణ

నకరికల్లు, నవంబర్ 20 (జనస్వరం) : గుండ్లపల్లి గ్రామంలో జనసేన పార్టీ నకరికల్లు మండలం వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ నాగూర్ వలి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణకి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన విచ్చేసిన ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వర్లు, ఉమ్మడి గుంటూరు జిల్లా వైస్ ప్రెసిడెంట్ అడపాల మాణిక్యరావు, షేక్ ఇస్మాయిల్ బేగ్, వినుకొండ నియోజకవర్గ ఇన్చార్జి కొజ్జేటి నాగ శ్రీను, గుంటూరు జిల్లా కార్యదర్శి సిరిగిరి శ్రీనివాసరావు సత్తెనపల్లి టౌన్ ప్రెసిడెంట్, రాడ్లు శీను, నకరికల్లు మండలం వైస్ ప్రెసిడెంట్ బత్తిన శీను బాదనీయుడు సుబ్బారావు గుండ్లపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడిగా ఉదరపు చిన్న రాజుకి ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు నియామక పత్రాలు ఇవ్వడం జరిగినది, రాజుపాలెం మండలం, వైస్ ప్రెసిడెంట్ పసుపులేటి వెంకటస్వామి, అంచుల అనూష్, గుండ్లపల్లి గ్రామ అధ్యక్షుడు ఉదారపు చినరాజు, దూదేకుల సైదు మస్తాన్, షేక్ మస్తాన్ వలి, టిడిపి నాయకులు బత్తుల సాంబ, శ్రీను, దూదేకుల సైదులు, బాజీ, గోపి, టిడిపి నాయకులు సగిణాల ఎల్లమంద, జనసేన పార్టీ నకరికల్లు మండలం ప్రధాన కార్యదర్శి రామాంజి, షేక్ ఖాజావలి జనసేన టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. గుండ్లపల్లి గ్రామం జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న ద్వంద్వ వైఖరి గురించి వివరిస్తూ ముఖ్యంగా పల్నాడు ప్రాంతం గురించి ఐదు దశాబ్దాలుగా అన్ని పార్టీలు అన్ని రాజకీయ పార్టీలు పల్నాడు ప్రాంతం వెనకబడింది వెనుకబడిందని చెప్తున్నారు కానీ ఆ పల్నాడు ప్రాంతంలో ఉన్న రాజకీయ పార్టీ నాయకులు మాత్రం వేల కోట్లుకు అధిపతులు అవుతున్నారు కానీ ఆ ప్రాంతం మొత్తం వెనుకబడి ఉంటుంది. మా ప్రాంతంలో ఉన్న కొండలను గుట్టలను గ్రానైట్ను మైనింగ్ను ఆక్రమించి దానిమీద వస్తున్న వందల కోట్ల రూపాయలు రాజకీయ నాయకులు జీవుల్లోకి వెళుతున్నాయి తప్ప వాటి ప్రతిఫలాలను ఆ ప్రాంత ప్రజలకు గాని ఆ ప్రాంత అభివృద్ధికి ఉపయోగించకుండా వెనుకబడిన ప్రాంతంగా చెప్పి ఇంకా రాజ్యమేలుతున్నారు. అలాగే భారీ నీటిపారుల శాఖ మంత్రులుగా వ్యవహరిస్తున్న అంబటి రాంబాబు సత్తనపల్లి నియోజకవర్గంలో రోడ్లు అత్యంత దారుణంగా ఉన్నాయని, సకాలంలో వర్షాలు పడకపోవడం వల్ల రాష్ట్రంలో రైతులు, ముఖ్యంగా పల్నాడు ప్రాంతంలో రైతులు నీటి ఎద్దడి ఏర్పడి ముంత నష్టపోయి తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారు. కనీసం భారీ నీటిపారుదల శాఖ మంత్రివర్యులు గా ఉండి మన రాష్ట్ర వాటా గురించి గానీ మన రాష్టానికి రావాల్సిన నీరు గురించి గానీ మాట్లాడి రైతులు పక్షాలు నిలబడాల్సింది పోయి గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కరువు లేదు ఏ నియోజకవర్గంలోనూ కరువు ప్రాంతాలు లేవని ప్రభుత్వానికి నివేదిక ఇచ్చి రైతులు కంట కన్నీర్ పెట్టిస్తున్నారు. అలాగే రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు మారాలన్న రాష్ట్ర ప్రజల భవిష్యత్తు బాగుండాలన్న, ఆంధ్రప్రదేశ్ను అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని ముఖ్య ఉద్దేశంతో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ, టిడిపి పార్టీలు ఉమ్మడిగా 2024లో ఎలక్షన్లో పోటీ చేయాలని ఈ రాష్ట్ర ప్రజల ముందుకు వస్తున్నారు. ప్రజలందరూ ఆలోచించి ఉమ్మడి ప్రభుత్వాన్ని ఏర్పర్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపే విదంగా ఉమ్మడి ప్రభుత్వం పని చేస్తుందని ప్రజలకు తెలియచెప్పారు.

పాయకరావుపేట నియోజకవర్గ కాపు సంక్షేమ సేన అధ్యక్షురాలిగా మహాలక్ష్మి

పాయకరావుపేట, నవంబర్ 20 (జనస్వరం) : పాయకరావుపేట నియోజకవర్గ కాపు సంక్షేమ సేన మహిళా అధ్యక్షురాలుగా పాయకరావుపేట పట్టణానికి చెందిన మహాలక్ష్మి ని నియమించినట్లు కాపు సంక్షేమ సేన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కరణం కళావతి తెలిపారు. కరణం కళావతి జనసేన పార్టీ పాయకరావుపేట నియోజకవర్గ ఇంఛార్జి గెడ్డం బుజ్జి, బిజెపి రాష్ట్ర నాయకులు, ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ ఛైర్మన్ తోట నగేష్ , కాపు సంక్షేమ సేన జిల్లా అధ్యక్షులు నగిశెట్టి గంగబాబు చేతుల మీదుగా ఈ నియామక పత్రాన్ని మహాలక్ష్మికి అందజేశారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి మాట్లాడుతూ తనను కాపు సంక్షేమ సేన పాయకరావుపేట నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలుగా నియమించినందుకు నాయకులు గెడ్డం బుజ్జి, కరణం కళావతి, వీర మహిళ నారపురెడ్డి పద్మావతిలకు కృతజ్ఞతలు తెలిపారు.

చంద్రబాబు రుణం తీర్చుకునేందుకు ఇదే మంచి తరుణం

ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

కుప్పం నవంబర్ 20 (జనస్వరం) : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గ ప్రజలకు, గ్రామాలకు, పట్టణానికి చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ లక్ష ఓట్ల మెజారిటీయే లక్ష్యంగా పనిచేసే దిశగా టిడిపి ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ “ గతం గుర్తు చేసుకుందాం బాబు రుణం తీర్చుకుందాం”అనే కార్యక్రమాన్ని రెండవ రోజు సోమవారం గుడిపల్లి మండలం యామగాని పల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి ప్రారంభించారు. వైసిపి ప్రభుత్వం గడచిన నాలుగున్నర ఏళ్ల పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. యమగాని పల్లి గ్రామానికి తెలుగుదేశం ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఇటీవల ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను మహిళలకు వివరించారు. గుర్తు గుర్తు చేసుకుందాం బాబు రుణం తీర్చుకుందాం కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ను గ్రామీణ మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. యామిగానిపల్లె పల్లె గ్రామం లో ఇంటి ఇంటికీ తిరుగుతూ బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారంటీ... వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రం తో పాటు కుప్పం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాలన్నారు. రాష్ట్రంలో కుప్పంకు ఒక ప్రత్యేక స్థానం ఉందని ఆస్థానాన్ని కల్పించిన దేవుడు నారా చంద్రబాబు నాయుడని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల్లో తిరుగుతున్న ప్రతిచోట చంద్రబాబు చేసిన అభివృద్ధి కళ్ళకు కనిపిస్తున్నాయని, వైసిపి అధికారంలోకి వచ్చాక ఎలాంటి అభివృద్ధి జరగలేదని ప్రజలు నిర్మొహమాటంగా చెబుతున్నారన్నారు. కుప్పం ఎడ్యుకేషనల్ హబ్గా తీర్చడంతో ఎంతోమంది యువతీ యువకులు విదేశాలలో స్థిరపడ్డారని దానికి కారణం చంద్రబాబు చేసిన కృషి అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలలో ప్రతి పథకం ప్రజలకు చేరుతాయని ధీమా వ్యక్తం చేశారు. టిడిపి అధికారంలోకి రాగానే గతంలో చేసిన అభివృద్ధికంటే రెండింతలు కుప్పంను అభివృద్ధి చేయడం తధ్యమన్నారు. నిరుద్యోగ యువతకు కుప్పంలో అనేక పరిశ్రమలు తీసుకువచ్చి ఉద్యోగ కల్పనకు టిడిపి శ్రీకారం చుడుతుందన్నారు.

సామాజిక సేవా కార్యక్రమాలలో దూసుకు వెళుతున్న టీడీపీ యువ నేత మాడా సుబ్రహ్మణ్యం

- అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యం.
- అధినేత చంద్రబాబు ఆరోగ్యం బాగుండాలని సేవా కార్య క్రమాలు
- సూర్యలంక బీచ్ వద్ద భారీ అన్న సమారాధన
- కార్తీక మాసంలో ప్రతి సోమవారం అన్న సమారాధన
- నవంబర్ 1 నుండి క్రైస్తవ సోదరుల కోసం ప్రత్యేక సేవా కార్యక్రమాలు

బాపట్ల, నవంబర్ 20 (జనస్వరం) : బాపట్ల నియోజకవర్గ పరిధిలోని,కర్లపాలెం మండలం నల్లమోతులవారి పాలెం సర్పం చ్,తెలుగుదేశంపార్టీ యువనేత మాడా సుబ్రహ్మణ్యం, సామాజిక సేవా కార్యక్రమాలలో దూసు కు వెళుతూ, ప్రజోపకరమైన సేవా కార్యక్రమాలు నిర్వహి స్తూ, పార్టీలకతీతంగా,ప్రజలం దరి ఆదరాభిమానాలు చూర గొంటున్నారు. ఈశ్వరుని అనుగ్రహం, ఆశీస్సులతో, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ, కార్తీక మాసంలో ప్రత్యేకించి భక్తులకు, అన్న సమారాధన సేవా కార్యక్ర మాలు నిర్వహిస్తున్నామని, టిడిపి యువనేత మాడ సుబ్ర హ్మణ్యం తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావట మే లక్ష్యంగా, నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిని చేయటమే ధ్యేయంగా, తన శాయశక్తులా కృషి చేస్తున్నాన ని,సుబ్రహ్మణ్యం స్పష్టంచేశారు. కార్తీక మాసం పూర్తయ్యేంత వరకు, సూర్యలంక బీచ్ వద్ద, భక్తులకు అన్న సమారాధన కార్యక్రమాలను కొనసాగిస్తా మన్నారు. అలాగే నవంబర్ 1 నుండి 20వ తేదీ వరకు, క్రైస్త వ సోదరుల కోసం ప్రత్యేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

ఓటర్ల జాబితాలో అనేక తప్పులు పొరపాట్లు ఉన్నాయి

విజయవాడ, నవంబర్ 21 (జనస్వరం) : పశ్చిమ నియోజకవర్గం ముసాయిదా ఓటర్ల జాబితాలో అనేక తప్పులు పొరపాట్లు ఉన్నాయని వీటన్నిటిని తొలగించి ఖచ్చితమైన తుది ఓటర్ల జాబితా విడుదల చేయాలని పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ సూచనల మేరకు ఎన్టీఆర్ జిల్లా సబ్ కలెక్టర్ అదితి సింగ్కి ఆధారాలతో సహా ఫిర్యాదు చేసిన పశ్చిమ నియోజకవర్గ నాయకులు పొట్నూరి శ్రీనివాసరావు, కొరగంజి వెంకటరమణ, మల్లెపు విజయలక్ష్మి, తిరుపతి అనూష, సోమీ గోవింద్, బోమ్ము.రాంబాబు, దాసిన. జై కృష్ణ సొమి.మహేష్ సోమవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అదితి సింగ్ సూచనల మేరకు జిల్లా రెవెన్యూ అధికారి డివి నాగేశ్వరావుని జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి పశ్చిమ నియోజకవర్గ ఓటర్ల జాబితా పూర్తిగా భవానీపురం ఎమ్మార్వో పరిధిలో ఉంటుందని, తప్పక ఈ విషయాన్ని పర్యవేక్షిస్తామని, బూత్ లెవెల్ ఆఫీసర్ లతో మీటింగ్ ఏర్పాటు చేస్తామని, అన్ని పార్టీలతో జరగబోయే మీటింగ్లో కూడా పశ్చిమ నియోజకవర్గ ఓటర్ల జాబితాపై చర్చ చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి అనూష, పొట్నూరి శ్రీనివాస రావు, కొరగంజి వెంకట రమణ, మల్లెపు విజయలక్ష్మి, బొమ్ము రాంబాబు, సిగినంశెట్టి రాము గుప్తా,దాసిన జై కృష్ణ బావిశెట్టి శ్రీనివాస్, నోచర్ల పవన్ కళ్యాణ్ ,సోమీ మహేష్ లు ఉన్నారు.

రుషికొండలో రాజమహల్ నిర్మించుకొంటూ

క్లాస్ వార్ అంటారా?

(మొదటిపేజీ తరువాయి)

మత్స్యకారులు కూడా అటుపోరాదు

రుషికొండపై టూరిజం ప్రాజెక్టు నిర్మిస్తున్నామని రూ. 140 కోట్లు బ్యాంకుల నుంచి రుణం తీసుకొచ్చారు. 750 ఎగ్జిక్యూటివ్ ఛైర్స్, 100 సోఫా సెట్లు కొనుగోలు చేశారు. పడకలు 20 మాత్రమే కొన్నారు. నిజంగా ఈ ప్రాంతంలో రిసార్టులే నిర్మిస్తే 20 పడకలతో గదులు ఏ మూలకు సరిపోతాయి? ఇది ముమ్మాటికి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం కోసం కొన్న ఫర్నేచరే. ఇదంతా బయటకు తెలుస్తున్నా ఇంకా బ్యాంకులను మోసం చేయడానికి అధికారులు ప్రయత్నిస్తున్నారు. రెండు రోజుల క్రితం కూడా సంబంధిత మంత్రి టూరిజం ప్రాజెక్టు అని మాట్లాడారు. జరుగుతున్న పనులు కొనుగోలు చేస్తున్న ఫర్నిచర్ చూస్తుంటే మాత్రం అందుకు విరుద్ధంగా కనిపిస్తున్నాయి. ఇంత జరుగుతున్నా ఇప్పటికీ కూడా రిషికొండపై నిర్మిస్తుంది ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం అని దమ్ము, ధైర్యంతో చెప్పలేకపోతున్నారు. ఇంత పెద్ద రిసార్టులో 20 రూములే కడితే ఎప్పటికి రెవెన్యూ జనరేట్ చేయగలుగుతారో ప్రజలకు పర్యాటక శాఖ అధికారులు వివరించాలి. రుషికొండ నిర్మాణాలపై నాలుగేళ్ల నుంచి రచ్చ నడుస్తోంది. పర్యావరణానికి తీవ్ర విధ్వంసం జరుగుతుందని ప్రతిపక్షాలు ఆందోళనలు చేశాయి. మా జనసేన నాయకులు అక్కడి పర్యావరణ విధ్వంసంపై న్యాయస్థానాల్లో పిటీషన్లు వేశారు. కొంతమంది జనసేన నాయకులపై కేసులు కూడా నమోదయ్యాయి. విశాఖ పర్యటనలో ఉండగా మా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ రెండుసార్లు రుషికొండపై నిర్మాణాలను పరిశీలిద్దామని వెళ్తే వేలాది మంది పోలీసులతో అడ్డుకున్నారు. రహదారులపై బారికేడ్లు పెట్టి నిర్భందించారు. నిజానికి అక్కడ కడుతున్నది టూరిజం ప్రాజెక్టు అయితే ఇన్ని నిబంధనలు ఎందుకు? చివరకు మత్స్యకార సోదరులు కూడా అటువైపు పోకూడదనీ, జీపీఎస్ పెట్టుకోవాలని నిబంధనలు పెట్టారు.

జగన్ బాగోతాలు ఒక్కొకటిగా బయటకు వస్తున్నాయి

ప్రజలను మోసగించడానికి, అవినీతి కప్పిపుచ్చుకునేందుకు వైసీపీ ప్రభుత్వం శతవిధాల ప్రయత్నించింది. ప్రభుత్వ ఉత్తర్వులను ఆన్ లైన్ లో ఉంచకుండా దాచి పెట్టింది. దీనిపై గౌరవ హైకోర్టు ప్రభుత్వ ఉత్తర్వులను ఆన్ లైన్ లో పెట్టాలని ఆదేశించడంతో ప్రభుత్వ అవినీతి, జగన్ బాగోతం ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. దొంగ జీవోల ద్వారా క్యాంపు కార్యాలయం నిర్మాణానికి వందల కోట్లు విడుదల చేయడం కూడా హైకోర్టు చొరవతోనే బయటపడింది. ఇందుకుగానూ ముందుగా గౌరవ హైకోర్టుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈ అవినీతిలో భాగమైన ప్రతి ఒక్కరిపై ప్రభుత్వం మారిన తరువాత చర్యలు తీసుకుంటామ”ని అన్నారు.

Owned by : Sake Naresh (Chairman) - 9642067900, Managed by : Jammu Sai Kalyan (Managing Director) - 7013030690, Mahendra (Sub editor) - 9866140211 REGD NO : APTEL 16144, Mail Id : janaswaramnews@gmail.com Dr.no : 9-35-4A, Illipilli Narasimha Rao Street, Opp KBN College, Kothapeta, Vijayawada - 520001.